




ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
20-2-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 170

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# ఆ పార్టీలతో జాగ్రత్త

సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'ప్రజల తెలంగాణ' లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

- సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంపై సిఎం, మంత్రులకు అభినందన
- తెలంగాణ కాంగ్రెస్ నేతల సమావేశంపై ఎక్స్ వేదికగా ఖర్గే వెల్లడి
- కాంగ్రెస్ అగ్రనేతలతో రెండుగంటలపాటు సిఎం, మంత్రుల భేటీ
- మేడారం జాతర నిర్వహించినందుకు మంత్రి సీతక్కకు ప్రత్యేక అభినందనలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 ప్రభాత సూర్య :** :సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం అందించడం తమ ప్రధాన సంకల్పమని ఆయన వెల్లడించారు. ఢిల్లీలోని మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ కాంగ్రెస్‌కు సంబంధించిన కీలక సమీక్ష సమావేశం జరిగింది. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు

2లో

### ఆరు గ్యారెంటీలు సహా హామీలపై
# స్పష్టత ఇవ్వాలి

ఇచ్చిన హామీ మేరకు కేటాయింపులు చేపట్టాలి

ఈ బడ్జెట్‌లో కేటాయింపులతో నిజాయితీ చాటాలి

సిఎం రేవంత్‌కు కెటిఆర్ లేఖ



**హైదరాబాద్, ప్రభాత సూర్య :** ఆరు గ్యారెంటీల పేర్లు చెప్పి అధికారంలోకి వచ్చి వాటి అమలను పక్కన పెట్టారని, ఇప్పటి వరకు ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆరు గ్యారెంటీలో హామీ ఇచ్చిన మహిళలు, వృద్ధులు, విద్యార్థి, యువత, రైతన్నల కోసం భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. డిక్లరేషన్ల పేరుతో హామీలు ఇచ్చిన మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగలేఖ రాశారు.

2లో



## 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

తొలిరోజు వర్నర్ ప్రసంగంతో ప్రారంభం

28న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి



2లో

## మంత్రుల అవినీతి చిట్టా బయటపెడతాం: బండి

2లో

### ఉచిత పథకాలపై మరోమారు
## సుప్రీం సీరియస్

ప్రజల సొమ్మును దుబారా చేయడంపై ఆగ్రహం

పేదలకు విద్య తదితర కనీస అవసరాలు కల్పించాల్సిందే

చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం వ్యాఖ్యలు



### కృత్రిమ మేధ ఆవిష్కరణలకు
# వేదికగా తెలంగాణ

ఏఐ యూనివర్సిటీ, ఏఐ హబ్‌ల ఏర్పాటుకు బడ్జెట్ కేటాయింపులు

ఇంపాక్ట్ సమ్మిట్ రౌండ్ టేబుల్ సమావేశంలో శ్రీధర్ బాబు

2లో

## జాతిపిత గాంధీతో కెసిఆర్‌కు పోలికా

జాతిపిత అని చెప్పకోవడానికి సిగ్గుండాలి

ప్రజల సమస్యలపై ఎందుకు మాట్లాడరు..

ఎందుకు అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేస్తారు

కెసిఆర్ జాతిపిత ప్రకటనపై మండిపడ్డ కడియం శ్రీహరి

# డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు

కొత్త ఆవిష్కరణలు ఆర్థిక వ్యవస్థ వృద్ధికి తోడ్పాటు

ఇండియా ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో టెక్ దిగ్గజాల వెల్లడి

విశాఖ మీదుగా ఐటిటి ఖరగ్‌పూర్‌కు వెళ్లేవాడిని

అదే విశాఖలో ఇప్పుడు గూగుల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం

ఎఐ సదస్సులో గూగుల్ సిఇవో సుందర్ పిచాయ్



2లో

## మన ఆలోచనలకు అందనంతగా ఎఐ

మానవ అభివృద్ధిలో ఎఐది కీలక భూమిక

భారత్‌లో ఎఐ పురోభివృద్ధి చరిత్రగా నిలుస్తుంది

ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని చెప్పారు. కృత్రిమ మేధను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు. భారత్‌లో ఏఐ పురోభివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుందన్నారు. కృత్రిమ మేధకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుందని, అదే సద్వినియోగం చేసుకుంటే పరిష్కారాలు చూపుతుందని అన్నారు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ ఏం చేయగలదో కాదు..



2లో

# వచ్చే మేలో పార్టీని ప్రకటిస్తా

ప్రధాన ప్రతిపక్షంగా ఎదుగుతాం

అధికారంలోకి రావడం ఖాయం

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు చేశారు. మే నెల మొదటి వారంలో మంచి రోజు చూసుకుని పార్టీని అధికారికంగా ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. పార్టీ పేరులో 'తెలంగాణ' అనే పదం తప్పనిసరిగా ఉంటుందని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని అన్నారు.

# జాతిపిత గాంధీతో కెసిఆర్‌కు పోలికా

జనగామ,**ప్రభాత సూర్య** :తెలంగాణ రాజకీయాల్లో 'జాతిపిత' అనే పదం ఇప్పుడు పెను దుమారం రేపుతోంది. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను ఆయన పార్టీ నేతలు 'తెలంగాణ జాతిపిత'గా అభివర్ణించడాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్రంగా తప్పుబట్టారు. భారతదేశానికి జాతిపిత ఒక్కరేనని, ఆయన మహాత్మా గాంధీ అని.. అలాంటి మహనీయుడితో కెసిఆర్‌ను పోల్చడం గాంధీజీని అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. అసలు కెసిఆర్ కు జాతిపిత అని చెప్పుకోవడానికి సిగ్గుండాలని ఆయన అత్యంత ఘాటుగా విమర్శించారు.నిజంగానే కెసిఆర్ జాతిపిత అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన ఎందుకు స్పందించడం లేదని కడియం శ్రీహరి ప్రశ్నించారు. ప్రజల కోసం పోరాడాల్సిన ప్రతిపక్ష నేత, అసెంబ్లీ సమావేశాలకు రాకుండా ఎక్కడ ఉన్నారని ఆయన నిలదీశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని అసెంబ్లీలో



ఎందుకు నిలదీయడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం సెంటిమెంట్‌ను వాడుకుని రాజకీయాలు చేయడం తప్ప, క్షేత్రస్థాయిలో ప్రజల మధ్యకు వచ్చి వారి కష్టాలను తీర్చే ఉద్దేశం కెసిఆర్‌కు లేదని ఎద్దేవా చేశారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కల్వకుంట్ల కుటుంబం చేసిన అవినీతి, అక్రమాలతో ప్రజలు విసిగిపోయారని కడియం ఆరోపించారు. అందుకే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించి, ఓటు వేయడానికి ఇష్టపడలేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులను కూలిపోయేలా నిర్మించడమే కాకుండా, రాష్టాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి దివాళా తీయించారు. ఎన్నో స్కామ్‌లలో ఇరుక్కున్న నేతను జాతిపిత అని ఎలా పిలుస్తారని ఆయన నిప్పులు చెరిగారు. అధికారం కోల్పోయినప్పటికీ బీఆర్ఎస్ నాయకుల ప్రవర్తనలో ఏమాత్రం మార్పు రాలేదని కడియం దుయ్యబట్టారు. వారి అహంకారం, అహంభావం వల్లే ప్రజలు వారికి దూరమయ్యారని, ఇప్పటికైనా చౌకబారు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. తెలంగాణ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాల్గొన్నారని, ఇది ఎవరి సొత్తు కాదని గుర్తు చేశారు. ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి ప్రవర్తించకపోతే భవిష్యత్తులో ప్రజలు మరింత గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

## 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** తెలంగాణ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల తేదీ ఖరారైంది. ఈనెల 26 నుంచి శాసనసభ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఫిబ్రవరి 28న అసెంబ్లీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. సారి సభను 10 నుంచి 15 రోజులపాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూపకల్పనపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖల వారీగా ప్రీ బ్జడెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. ఈసారి బ్జడెట్‌లో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. రైతు సంక్షేమం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి ఆరు గ్యారంటీల అమలుకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది. కొత్త సంక్షేమ పథకాలు, నీటిపారుదల, మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి వంటి అంశాలపైనా ప్రభుత్వం దృష్టి సారించనుంది. ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో పెన్షన్ల విషయంలో కీలక నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఇక, ఈనెల 23న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్‌లో బ్జడెట్ సమావేశాలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## వచ్చే మేలో పార్టీని ప్రకటిస్తా

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే ఎన్నికల్లో తన మొదటి ఛాయిస్ సిద్దిపేట అని, రెండో ఛాయిస్ బోధన్ అని పేర్కొన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ ఉండదని, ప్రధాన ప్రతిపక్షంగా తామే అవుతామని కవిత ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తామే వస్తామని, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ దారిలోనే వెళ్తోందని, కొత్త తరహా రాజకీయం చేయడం లేదని విమర్శించారు. తన పార్టీ వ్యక్తుల మీద కాకుండా వ్యవస్థల మీద నడవాలన్నారు. ప్రాంతీయ పార్టీలు లీడర్ సెంట్రిక్‌గా ఉంటాయని.. కానీ వ్యవస్థ నిర్మాణం జరగాలని,సైద్ధాంతిక పునాది ఉండాలని అన్నారు. మహిళలను అవమానించవద్దన్నారు కవిత. వైఎస్ షర్మిలా రెడ్డి నేడు ఏపీలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఉన్నారని.. కానీ, షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం ప్రజలకు నచ్చలేదని తెలిపారు. చిరంజీవి పార్టీ పెట్టి మూసివేయలేదా అని ప్రశ్నించారు. 'నా లైన్‌లో నేను వెళ్తున్నా.. నా ప్రయత్నం నాది' అని అన్నారు. తెలంగాణ వాదమే తమ పార్టీ మొదటి లైన్ అని తేల్చిచెప్పారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కింది స్థాయి నుంచి వచ్చినవారు కేంద్ర మంత్రులు అయ్యారని చెప్పుకొచ్చారు. కొత్త తరానికి తాను పెట్టబోయే పార్టీలో అవకాశాలు ఉంటాయని కవిత పేర్కొన్నారు.

## కృత్రిమ మేధ ఆవిష్కరణలకు వేదికగా తెలంగాణ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి19ప్రభాత సూర్య** :కృత్రిమ మేథకు సంబంధించిన నూతన ఆవిష్కరణల వేదికగా నిలుస్తున్న తెలంగాణా రాష్ట్రం అమెరికా పెట్టుబడిదారులకు అనేక అవకాశాలను కల్పిస్తోందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రతిష్టాత్మక 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్-2026' లో భాగంగా దేశ రాజధానిలో అమెరికా- ఇండియా వాజిజ్య మండలి ప్రతినిధులతో జరిగిన రౌండ్ టేబుల్ సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేసారు.ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యున్నత టెక్నాలిజి ఎకోసిస్టం రాష్ట్రంలో నూతన అవకాశాలను సృష్టించిందని శ్రీధర్ బాబు తెలిపారు. అమెరికా టెక్ దిగ్గజాలతో పబ్లిక్ ప్రేవేల్ భాగస్వామ్యాన్ని ఇప్పటికే తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. ముందు చూపుతో కూడిన స్థిరమైన విధానాలు ఏఐ పరిశోధనలకు ఆలంబనగా మారాయని శ్రీధర్ బాబు వివరించారు. ప్రజా సేవలపై రియల్ టైం పర్యవేక్షణతో కృత్రిమ మేథ వినియోగాన్ని పెంచిన విషయాన్ని ఆయన వెల్లడించారు. ఆ రో గ్య ం , వ్యవసాయం, విద్య, పట్టణాభివృద్ధి వంటి రంగాలపై దృష్టి సారించిన ఇన్నోవేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణను ఎఐ రంగంలో అగ్రగామిగా నిలబెట్టింది.కృత్రమ మేథ ఆవిష్కరణలకు ప్రపంచంలోనే ఒక ముఖ్య కేంద్రంగా నిలబడేలా తెలంగాణాను తీర్చుదిద్దు తున్నామని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రధర్ బాబు వెల్లడించారు.

## ఉచిత పథకాలపై మరోమారు సుప్రీం సీరియస్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి ప్రభాత సూర్య :** దేశంలో రాజకీయ పార్టీలు అందిస్తున్న ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రస్థాయిలో స్పందించింది. తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ఉచిత పథకాల వల్ల దేశ ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుందని కోర్టు హెచ్చరించింది. తమిళనాడులో ఉచిత విద్యుత్ సరఫరా, ఆర్థిక స్థితిగతులపై విచారణ చేపట్టిన కోర్టు, విద్యుత్ పంపిణీ సంస్థకు నిధులు ఎక్కడి నుండి వస్తున్నాయో వివరించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది. పేదలకు విద్య, కనీస అవసరాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని కోర్టు అంగీకరించింది. అయితే, పెద్ద పెద్ద భూస్వాములకు కూడా ఉచిత విద్యుత్ అందించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. 'సౌకర్యం కావాలనుకున్నప్పుడు డబ్బులు చెల్లించాలి కదా! పెద్ద భూస్వాములు ఉచితం అని అనవసరంగా లైట్లు, మెషీన్లు వాడుతున్నారు' అని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందే ఉచిత పథకాలను ప్రకటించే సంస్కృతిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు, సామాజికవేత్తలు తమ సిద్ధాంతాలను పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని హితవు పలికింది.

## మంత్రుల అవినీతి చిట్టా బయటపెడతాం: బండి

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీల చెంపచెల్లుమనిపించామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ బరితెగించి కాంగ్రెస్‌తో కుమ్మక్కైందని విమర్శించారు. భాజపాను అడ్డుకునేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ కుమ్మక్కయ్యాయి. మజ్లిస్ కోసమే భాగ్యనగరాన్ని సీఎం రేవంత్‌రెడ్డి మూడు ముక్కలు చేశారు. రూ.2.18 లక్షల కోట్ల పెట్టుబడులు ఎక్కడికి పోయాయి. దిల్లీకి మూటలు పంపేందుకే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఒక్కో మంత్రి అవినీతి చిట్టా బయటపెడతాం. అవినీతికి సంబంధించిన ఆడియో రికార్డులు మా వద్ద ఉన్నాయి. 2029లో ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ అధికారంలో ఉండదని బండి సంజయ్ అన్నారు.

## ప్రజల తెలంగాణ లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ

మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, దామోదర రాజనర్సింహా, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్, పార్టీ ప్రస్తుత పరిస్థితులు, ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది.సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభినందించారు. ముఖ్యంగా తెలంగాణ మున్సిపల్ ,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘనవిజయం నేపథ్యంలో ఈ సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మల్లికార్జున ఖర్గే తన అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. తెలంగాణ స్థానిక



సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిందని, రాష్ట్ర నాయకులు, మంత్రులతో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా తదుపరి కార్యాచరణపై చర్చించామని, సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం అనే లక్ష్యాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి ఆకాంక్షలను సాకారం చేస్తూ సమగ్ర తెలంగాణ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. సుమారు 2 గంటలపాటు భేటీ కొనసాగింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సీఎం, మంత్రులు, నాయకులతో సమగ్ర సమీక్ష నిర్వహించాం. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం చేయడంతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం అని ఖర్గే పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేడారం జాతరను ఘనంగా నిర్వహించినందుకు మంత్రి సీతక్కను కాంగ్రెస్ అగ్రనేతలు అభినందించారు. ఆదివాసీల అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతరపై సుమారు పది నిమిషాల పాటు చర్చ జరిగింది. సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ.. మేడారం జాతర చరిత్ర, ప్రాశస్త్యం గురించి మంత్రి సీతక్కను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమ్మక్క-సారలమ్మల పోరాట గాథను ఖర్గే, రాహుల్ ఆసక్తిగా విన్నారు. సమ్మక్క ? సారలమ్మల చరిత్రను దేశవ్యాప్తంగా చాటేందుకు సినిమా తీయాలని రాహుల్ గాంధీ సూచించారు. పార్టీ సమావేశంలో మంత్రి సీతక్క, రాహుల్ గాంధీ మధ్య సరదా సంభాషణ జరిగింది. మేడారం జాతరకు ఆహ్వానిస్తే తాము తప్పకుండా హాజరయ్యేవారమని రాహుల్ గాంధీ అన్నారు. 'ఆహ్వానిస్తే తాను కూడా తల్లుల దర్శనానికి వచ్చే వాడిని' అని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. అయితే సమయాభావం వల్ల వ్యక్తిగతంగా ఆహ్వానించలేకపోయినట్లు మంత్రి సీతక్క వివరించారు. వచ్చే జాతరకు తప్పకుండా అధికారిక ఆహ్వానం అందిస్తామని సీతక్క అన్నారు. 'ఆహ్వానం అందితే తప్పకుండా వస్తాము' అని రాహుల్ గాంధీ, ఖర్గే హామీ ఇచ్చారు.

## ఆరు గ్యారెంటీలు సహా హామీలపై స్పష్టత ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు సగం కాలం పూర్తవుతున్నా ,ఇప్పటికీ హామీల్లో 95 శాతం పెండింగ్‌లోనే ఉన్నాయని ఆరోపించారు. ఈ సారైన బ్జడెట్ లో కేటాయింపులు చేయాలని లేనిపక్షంలో తెలంగాణ సమాజం ఇంకా ఓపికపట్టే ప్రసక్తే లేదని గుర్తుచేశారు. ఆయా వర్గాలకు రెండు సంవత్సరాలుగా ఎగ్గొట్టిన హామీలను, కాంగ్రెస్ ఇస్తామని చెప్పిన నిధుల బకాయిలకు ఈ బడ్జెట్లో కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దాని నిలబెట్టుకోవాలన్నారు. ఈసారి కూడా హామీల అమలకు నిధులు కేటాయించకుంటే ప్రజల తరఫున ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తామని , మోసకారి కాంగ్రెస్‌ను ప్రజలపక్షాన నిలదీస్తామని హెచ్చరించారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఈ తరుణంలో 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మీరిచ్చిన హామీల గురించి తెలంగాణ ప్రజల పక్షాన గుర్తుచేసేందుకే ఈ లేఖ రాస్తున్నానని వెల్లడించారు. తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరిట మభ్యపెట్టి రెండేళ్లు గడిచినా ఇప్పటికీ అమలుకు నోచుకోని నేపథ్యంలో, కనీసం ఈ సారి బ్జడెట్ లోనైనా అవసరమైన నిధులు కేటాయించాలని కోరుతూ నాలుగు కోట్ల ప్రజల పక్షాన మిమ్మల్ని కోరుతున్నానని అన్నారు. వృద్ధులు, వితంతువులకు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్‌ను నాలుగు వేలకు పెంచడానికి ఎన్ని నిధులు కావాలో లెక్కగట్టి ప్రతి పైసాను ఈ సారి బడ్జెట్‌లో కేటాయించాల్సిన బాధ్యత మీపై ఉంది. అలాగే రాష్ట్ర జనాభాలో సగభాగంగా ఉన్న ప్రతి ఒక్క మహిళకు మహాలక్ష్మి కింద నెలకు రూ. 2500లు అందజేస్తామని హామీ ఇచ్చి 25 నెలలు గడిచినా ఇప్పటికీ ఒక్క లబ్దిదారుకు ఒక్క పైసా దక్కలేదు. అందుకే ఈసారి బ్జడెట్ కేటాయింపుల్లో ఈ గ్యారెంటీ అమలుకు అడుగులు పడకపోతే ఆడబిడ్డలు ఊరుకునే ప్రసక్తే లేదనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను. అలాగే కేసీఆర్ గారి హయాంలో తెలంగాణను పంజాబ్ నే తలదన్నేలా, దేశానికే ధాన్యాగారంగా తీర్చిదిద్దిన రైతులకు అందిన రైతుబంధును 15 వేలకు పెంచుతామని మాటిచ్చి మోసం చేసినందుకు ముందు క్షమాపణలు చెప్పి, ఆ మొత్తాన్ని బ్జడెట్ లో కేటాయించాలని అన్నదాతల పక్షాన కోరుతున్నాను. అలాగే ఇప్పటికే మూడుసార్లు పెండింగ్‌లో పెట్టిన రైతుబంధు పాత బకాయిలను కూడా చెల్లించాలన్న రైతుల డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నాను. అలాగే కౌలు రైతులకు, రైతు కూలీలకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వారి ఖాతాల్లో నిధులు జమ చేయాలని కోరుతున్నాను. కేవలం రైతులు, మహిళలకే కాదు,

నిరుద్యోగులకిచ్చిన ప్రతి హామీ కూడా రెండేళ్ల నుంచి పెండింగ్ లోనే ఉంది. తొలి ఏడాదే రెండులక్షల ఉద్యోగాల భర్తీతోపాటు, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి వంటి హామీల అమలుకు కూడా బ్జడెట్ లో కేటాయింపులు చేయాలని తెలంగాణ యువతీ యువకుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. అలాగే ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న ఆర్థిక సహాయం అందజేయడానికి 2026-2027 బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని కోరుతూ బీఆర్ఎస్ పక్షాన కోరుతున్నాను.ప్రజాపాలన పేరిట మరొొక్కసారి ప్రజలను మభ్యపెట్టడానికి, నిట్టనిలువునా మోసగించడానికే సన్నాహాలు చేస్తున్నట్లు కనబడుతోంది.

## డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి19ప్రభాత సూర్య** :డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోందని, ఏఐ కేంద్రంగా మారుతోందని పలుదేశాల ప్రతినిధులు ప్రశంసించారు. ప్రపంచంలోనే అతిపెద్ద కృత్రిమ మేధ సదస్సుకు భారత్ వేదికైంది. దిల్లీలోని భారత మండపంలో జరుగుతోన్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్'లో 118 దేశాలు పాల్గొన్నాయి. గురువారం జరిగిన సదస్సు అధికారిక ప్రారంభ కార్యక్రమంలో పలువురు దేశాధినేతలు, టెక్ దిగ్గజాలు పాల్గొని కీలక ప్రసంగం చేశారు. కొత్త ఆవిష్కరణలు ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో నడిపిస్తాయి. ఏఐ నిర్మాణం అందరికీ చాలా ఉపయోగంగా ఉంటుంది. భారత్‌ను సందర్శించిన ప్రతిసారీ మార్పుల వేగం చూసి ఆశ్చర్యపోతున్నా. విద్యార్థిగా ఉన్నప్పుడు ఐఐటీ ఖరగ్‌పూర్‌కు విశాఖ మీదుగా వెళ్లేవాడిని. అదే విశాఖ తీరంలో ఇప్పుడు గూగుల్ ఫుల్ స్టాక్ ఏఐ హబ్ ఏర్పాటవుతోంది' అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ తెలిపారు. డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోంది. గతంలో భారత్‌లో బ్యాంకు ఖాతా తెరవాలంటే సమస్యగా ఉండేది. ప్రస్తుతం ఎలాంటి పత్రాలు లేకుండానే బ్యాంకు ఖాతా తెరవగలుగుతున్నారు. ఫోన్‌లోనే బ్యాంకు ఖాతా తెరిచే సౌలభ్యం వచ్చింది. 140 కోట్ల మంది ప్రజలకు భారత్ డిజిటల్ ఐడెంటిటీ తీసుకొచ్చింది. ఆవిష్కరణల పథంలో అందరూ కలిసి ముందుకు సాగాలి. ప్రతినెలా 20 బిలియన్ల డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయి.

## మన ఆలోచనలకు అందనంతగా ఎఐ

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా సంక్షేమం, శ్రేయస్సే ఏఐకి మన బెంచ్‌మార్క్‌లు అని, మానవ కేంద్రీకృత ఏఐ నిర్మాణం మన లక్ష్యం అవ్వాలని ప్రధాని అన్నారు. కృత్రిమ మేథ మనలను శాసించకూడదని, మనమే ఏఐని శాసించాలని మోదీ చెప్పారు. కృత్రిమ మేథ వినియోగంలో 'మానవ్ విజన్' ఉండాలని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్ అని ఆయన వివరించారు.

# కర్కపల్లి సర్పంచ్ ని సన్మానించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వైనాల లింగన్న

**తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 19(ప్రభాత సూర్య):** ఉపసర్పంచ్ తొౌరుపునూరి రమేష్ కు సన్మానం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం నూతనంగా ఎన్నికైన కర్కపల్లి గ్రామ సర్పంచ్ అంబల లక్ష్మీ సాంబయ్య, ఉపసర్పంచ్ తొౌరుపునూరి రమేష్ గౌడ్ లను మర్యాదపూర్వకంగా గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వైనాల లింగన్న, సతీమణి వైనాల పద్మ. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ పంచాయతీ కార్యదర్శి సిహెచ్ అనిత, మండల నాయకులు సామినేని నాగేశ్వరరావు, తమ్మినేని రామారావు, వడ్డెర బాబురావు, గట్టు నరహరి హాజరయ్యారు.

# కేజీబీవీలో వంట మనిషి పోస్టుకు దరఖాస్తు ఆహ్వానం

## మండల విద్యాధికారి ఈ. గురువారావు




**చౌటుప్పల్. ఫిబ్రవరి 19. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల, కళాశాలలో తాత్కాలిక ఒప్పంద పద్ధతిలో సహాయ వంటమనిషి పోస్టు ఖాళీగా ఉందని ఎంఈఓ గురువారావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను ఆసక్తి గల స్థానిక మహిళలు ఈనెల 23 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కనీస అర్హత ఏడవ తరగతి లేదా ఆపైన చదివిన స్థానిక మహిళ అభ్యర్థులై ఉండాలని తెలిపారు.పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను మండల విద్యాధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు.పూర్తి వివరాలకు కేజీబీవీ పాఠశాలలో సంప్రదించి తెలుసుకోవచ్చునని తెలిపారు.

# యూరియా సమస్యలపై జిల్లా వ్యవసాయ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం





మిర్యాలగూడ ఫిబ్రవరి 19:-( ప్రభాత సూర్య): మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో యూరియా సమస్యలపై శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, జిల్లా వ్యవసాయ అధికారి పి. శ్రవణ్ కుమార్, ఎడిఎ డి.సైదానాయక్, నియోజకవర్గ అగ్రికల్చర్ అధికారులు, రైతులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో రానున్న వారం రోజులు చాలా కీలకమన్నారు. వారం రోజులు రైతులకు ఇప్పటివరకు ఇచ్చిన యూరియా కంటే అధికంగా సొసైటీలలో నిల్వలు చేయాలని జిల్లా కలెక్టర్ కి ఫోన్ చేసి తెలిపారు.వెంటనే సానుకూలంగా స్పందించిన కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ రానున్న వారం రోజులు రైతులకు సరిపడ యూరియాను అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు వారం రోజులు అప్రమతంగా ఉంటూ అవకాశాన్ని సాధ్వినియోగం చేసుకొని యూరియాను బుక్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 19(ప్రభాత సూర్య ):** హిందూ రాజ్యస్థాపన కోసం పోరాడిన యోధుడు..!! ఓటమి ఎరుగని ధీరుడు..!! దైవభక్తికి, మహిళల పట్ల అకుంఠితమైన భావం కలిగిన రాజనీతి దురందరుడు.. మరాఠా సామ్రాజ్య స్థాపకుడు..!! భరత మాత ముద్దు బిడ్డ..తాను చేసిన యాగానికి పరవశించి ప్రత్యక్షమైన శ్రీశైల భ్రమరాంబిక దేవి ద్వారా వీర ఖడ్గాన్ని పొందిన వీరుడు.. మొగల్ సామ్రాజ్యపు రాజు ఔరంగ జేబుని మట్టి కరిపించిన శూరుడు.. అఖండ హిందూ హృదయ సామ్రాట్ శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలని ఘనంగా నిర్వహించిన సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రం గల హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు బొమ్మని రఘు గౌడ్, మొగుదాల యాదగిరి, ఆవుల రాజు యాదవ్, చింతల గణేష్, వీరమళ్ళ అరుణ్ గౌడ్, రాసాల మధు సాగర్ తదితరులు పాల్గొన్నారు..

# ఛత్రపతి శివాజీ మహారాజ్ కు పూలమాల వేసి జయంతిని జరుపుకున్న రజక నాయకులు

**తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి**



**మహబూబ్నగర్, ఫిబ్రవరి 19(ప్రభాత సూర్య):** తరగని స్ఫూర్తి నానాటికీ పెరుగుతున్న ఖ్యాతి హిందూ సమాజంపై ఎక్కడ దాడి జరిగినా నేనున్నానంటూ అభయం కల్పించిన వీరుడు వేసిన ప్రతి అడుగు హైందవ సమాజ ఔన్నత్యానికే అనేది సత్యం. వెన్ను చూపని ఆయన పోరాటంలో కుటుంబాన్ని కోల్పోయాడు. వారి త్యాగాలు హిందూ సమాజానికి సదా ఆదర్శం."అదిగో ఛత్రపతి... ధ్వజమెత్తిన ప్రజాపతి... భరతమాత నుదుటిపై నెత్తుటి తిలకం దిద్దిన మహావీరుడు" ఆయన గురువైన సమర్థ రామదాసు పరీక్షలో నెగ్గి గురు భక్తిని చాటుకున్న వీరుడు తల్లిపై అమితమైన ప్రేమ కలిగిన యుద్ధ వీరుడు అతడే ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతిని గురువారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రం రాజేంద్ర నగర్ లోని చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి జయంతి జరుపుకున్న తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న, పట్టణ గౌరవ అధ్యక్షులు యాదేశ్ కుమార్,పట్టణ అధ్యక్షులు దర్మపూర్ నాగరాజు, ఉపాధ్యక్షులు నర్సిములు, కార్యవర్గ సభ్యులు రాంపూర్ యాదయ్య , తిరుమలేశ్ , రిపోర్టర్ లక్ష్మణ్ , తిరుపతయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్కబావిగూడెంలో చత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన



**మాడ్గులపల్లి, మాడుగులపల్లి మండలం ప్రభాత సూర్య (ఫిబ్రవరి 19) ప్రతినిధి:** భారతదేశంలో మరాఠా సామ్రాజ్య న్ని నెలకొల్పి మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన మరాఠావీరుడుగా పేరు గాంచిన భరతమాత ముద్దుబిడ్డ ఛత్రపతిశివాజీ ,మహారాజ్, జయంతిసందర్భంగా మాడ్గులపల్లి మండలం ఇస్కబావిగూడెంగ్రామంలోగురువారం చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహనిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామం పురప్రముఖులు, చత్రపతి శివాజీ యూత్,సభ్యులు,మొల్లాల.కృష్ణా రెడ్డి,జెరిపోతుల.రాములు గౌడ్, తంగేళ్ల.సంజీవరెడ్డి, మంచికంటి. నాగిరెడ్డి,సమిరెడ్డి,మంగారెడ్డి, మొల్లాల. నవీన్ రెడ్డి, మొల్లాల. భాస్కర్ రెడ్డి,మొల్లాల సైదిరెడ్డి,పుట్ట.నవీన్, శేషగాని. లింగాస్వామి ,మంచికంటిసాయి,మంచికంటిశ్రీనివాస్ రెడ్డి, పోతురాజు.సురేష్, కర్ర.శ్రీకాంత్ రెడ్డి, వల్లపురెడ్డి విజయ్ రెడ్డి, వల్లపురెడ్డి శరత్ రెడ్డి,పుట్ట.ప్రశాంత్, పుట్ట.సురేష్ గుణగంటి గోపి, మంచి కంటి మణికుమార్, మంచికంటి పద్మారెడ్డి, తెనాలి గోపాల్ రెడ్డి, మొల్లాల సతీరెడ్డి, తదిత రులు పాల్గొన్నారు.

# న్యాయవాది సురేష్ ఇంటిపై దాడికి నిరసనగా బార్ అసోసియేషన్ విధులను బహిష్కరించి ధర్నా



**మిర్యాలగూడ ఫిబ్రవరి 19:- (ప్రభాత సూర్య):** నల్లగొండలో న్యాయవాది జి. సురేష్ ఇంటిపై దాడికి నిరసనగా మిర్యాలగూడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు గురువారం సముదాయంలోని 4 కోర్టుల విధులను బహిష్కరించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ న్యాయవాది జి.నరేష్ ఇంటి మీద దాడి చేసిన దుండగులను తక్షణమే అరెస్టు చేసి రిమాండ్ కి తరలించాల్సిందిగా డిమాండ్ చేశారు. ఒక కేసులో ముద్దాయి తరపున వాదిస్తున్న లాయర్ ఇంటిపై దాడి చేసి ఇంటిలోని ఫర్నిచర్ ను ధ్వంసం చేసి, అడ్డువచ్చిన భార్య పిల్లలపై పాషవికంగా దాడి చేసి కొట్టి భయభ్రాంతులకు గురి చేసిన దుండగులను అరెస్టు చేసి వారిపై కఠినమైన కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యం ఎక్కడో ఒకచోట న్యాయవాదులపై పాశవిక దాడులు జరుగుతున్నాయని చాలామంది న్యాయవాదులని నడిరోడ్డు మీద బహిరంగంగా చంపేస్తున్నారని. న్యాయవాదుల ఇంటి మీద దాడి చేసి కుటుంబ సభ్యులను హతమార్చాలని చూస్తున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం తెచ్చి వారిపై దాడులకు పాల్పడేవారిని ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ద్వారా వెంటనే శిక్షించేలా ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. నిరసనలో న్యాయవాదులు జనరల్ సెక్రెటరీ అలుగుబెల్లి భూపతిరెడ్డి, ఉపాధ్యక్షులు సుండి శ్రీనివాస్, గొడ్డటి సాయికుమార్ యాదవ్, కర్ణం లింగయ్య, ఎస్సార్కే ప్రభాకర్, ఏజీపీ పి.శ్రీధర్ గౌడ్, పుట్లూరు పుల్లారెడ్డి, సిహెచ్ పద్మయ్య, కస్తూరి నాగేందర్, అలుగుబెల్లి స్వరాజ్యం, మట్టయ్య దూపాటి, రాజశేఖర్ నాయక్, రాయారపు భాస్కర్, మోదాల మల్లేష్, శీలం వీరేంద్ర నాయుడు, పెద్దమామ్ కిరణ్, వినోద్, బాలునాయక్, వల్లేటి రాము, మంద సైదులు, కందిబండ శ్రీనివాస్, గాదే చంద్రశేఖర్ రెడ్డి, వేణుగోపాల్ పాల్గొన్నారు.



# టీజీఎస్డబ్ల్యూ ఆశ్రమ పాఠశాల, కళాశాలను తనిఖీ చేసిన అధికారుల బృందం



**మిర్యాలగూడ , ఫిబ్రవరి 19:- (ప్రభాత సూర్య)** : మిర్యాలగూడ పట్టణం గాయత్రినగర్ లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల, జూనియర్ కళాశాలను గురువారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ ఆదేశాలతో మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జె. వెంకట్ రెడ్డి, ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, తహసీల్దార్ పి.శ్రీనివాస్ అధికారుల బృందం గురువారం తనిఖీ చేశారు. పాఠశాల, కళాశాల భవనం వృధానీటి పైపులు లీకు కావడంతో పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి సంబంధిత భవనం యజమానికి రిపేర్ల కోసం చెప్పాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. దోమల బెడద ఉందని విద్యార్థులు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా విద్యార్థుల భోజనం పరిశీలించారు. అన్నం మెత్త బడిందని విద్యార్థులు పేర్కొన్నారు. కొత్త బియ్యం కావడం వల్ల మెత్త బడిందని బియ్యం మార్చాలని విద్యార్థులు కోరారని అధికారుల బృందం సబ్ కలెక్టర్ అమిత్ కు నివేదించారు.



# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు.......

**హైటెక్ సీటీ ప్రభాత సూర్య :** ఇజ్జాత్ నగర్ లో ఇజ్జాత్ నగర్ శివాజీ సర్కిల్ మీనాక్షి స్కై లైన్ వద్ద బీజేపీ, రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు గంగల రాధాకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, అభ్యర్థులు మరియు కార్యకర్తలు పాల్గొని మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వేడుకలు దేశభక్తి నినాదాలతో ఉత్సాహభరితంగా కొనసాగాయి.ఈ సందర్భంగా గంగల రాధాకృష్ణయాదవ్ మాట్లాడుతూ...శివాజీ మహారాజ్ గారు స్వరాజ్య స్థాపన కోసం చేసిన పోరాటం భారత చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందని పేర్కొన్నారు. ధర్మ పరిరక్షణ, స్త్రీ గౌరవం, సమర్థ పరిపాలన మరియు ప్రజా సంక్షేమానికి ఆయన చూపిన మార్గం నేటి నాయకులకు ఆదర్శమని తెలిపారు. యువత శివాజీ మహారాజ్ స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, బాలు నాయక్, నరేష్ రెడ్డి, శ్రీశైలం, కుమార్, వేణుగోపాల్ రెడ్డి, మోహన్ నాయక్, భారతి, బలమ్మ, సాలమ్మ, నాగమ్మ, యశోథ్, కృష్ణమ్మ మహిళా మోర్చా సభ్యులు, యువ మోర్చా కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు.....

**మాదాపూర్ ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ మరియు కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వారి క్యాంపు కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బాబుబాయ్,షేక్ ఇమ్రాన్, అరవింద్,సలీం,లక్ష్మణ్, నరేందర్ రెడ్డి, శ్రీకాంత్,నీలేష్,అఖిల్ కార్యకర్తలు మరియు మాధవరం కృష్ణారావు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాజరాజేశ్వరి ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఘనంగా మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన విద్యార్థి నాయకుడు అశ్వంత్ కుమార్**





**కూకట్ పల్లి, ఫిబ్రవరి 19 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన సందర్భంగా రాజరాజేశ్వరి ఓల్డ్ ఏజ్ హోమ్ లో విద్యార్థి నాయకుడు అశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి కూకట్ పల్లి కోఆర్డినేటర్ సతీష్ అరోరా, వివేకానంద డివిజన్ మాజీ కార్పొరేటర్ రంగారావు, ఎర్రవెల్లి సతీష్ రావు, అనిల్ రెడ్డి, మాచర్ల భద్రయ్య ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థి నాయకుడు యశ్వంత్ కుమార్ మాట్లాడుతూ జన హృదయనేత, డైనమిక్ లీడర్, మన ప్రియతమా నాయకులు, హ్యాట్రిక్ ఎమ్మెల్యే పేదలంటే ప్రాణం ఇచ్చే నాయకుడు, పేదలకు ఏ ఆపద వచ్చిన ఆపద్బాంధవుడు లాగా అండగా ఉంటూ కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలని తన సొంత కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్నాడని అన్నారు. ఎవరికీ ఏ కష్టం రాకుండా బడుగు, బలహీన వర్గాల వారికి వెన్నంటే ఉంటూ వారి అవసరాలను తీర్చే గొప్ప నాయకుడు మాధవరం కృష్ణారావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు ఆంజనేయులు, సత్తన్న, జగదీష్ గౌడ్, సంతోష్, రాజు, హరీష్, చందు, కిరణ్, విక్రమ్, సునీల్, దీపు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్సరాజ్ నూతన గిఫ్ట్ షాపును ప్రారంభించిన పిఏసి చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 19 (ప్రభాత సూర్య) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోగల అడ్డగుట్ట మెయిన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అన్సరాజ్ గిఫ్ట్ షాపును గురువారం పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ కిషోర్ కు దినదిన వ్యాపార అభివృద్ధి చెందాలని గిఫ్ట్ షాప్ యజమాని కిషోర్ కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అమర్చంద్, సంజీవరెడ్డి, శ్రీనివాస్ యాదవ్, ఎండి ఇబ్రహీం, కమిటీ సభ్యులు జి ప్రసాద్ శ్రీధర్ రావు, సూర్యనారాయణ, లక్ష్మీనారాయణ, సి కె రెడ్డి మూర్తి, జి.రవికుమార్, సునీల్ పటేల్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి వేడుకలు...



**మియాపూర్ ప్రభాత సూర్య :** ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి ఉత్సవాలలో భాగంగా మియాపూర్ డివిజన్ న్యూ కాలనీ శివాలయం వద్ద నుండి తారా నగర్ తుల్జాభవాని ఆలయం వద్ద వరకు నిర్వహించిన ర్యాలీ లో భారీ సంఖ్యలో విచ్చేసిన కుల , మత ప్రాంతాలకతీతంగా భారీ సంఖ్యలో విచ్చేసిన బంధువులందరితో కలిసి పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు మనం 396 వ జయంతి ఉత్సవాలు జరుపుకుంటుంది కేవలం పుట్టిన రోజుల కాదని, హైందవ స్వరాజ్యం కోసం ధర్మ రక్షణ ప్రతిజ్ఞ చేసిన ఒక ధీరుడి విజయోత్సవమని అన్నారు, ?శివాజీ మహరాజ్ మనకు ఎల్లప్పుడూ స్ఫూర్తి ప్రదాతేనని, ?350 ఏళ్ల క్రితం మన దేవాలయాలను కూల్చివేస్తుంటే, వాటిని పునర్నిర్మించి ధర్మాన్ని నిలబెట్టిన ఘనత మన శివాజీదని, నేడు మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాశీ విశ్వనాథ్ ధామ్ నుండి అయోధ్య రామమందిరం వరకు చేస్తున్నది అదే ధర్మ రక్షణ కార్యమని, ?శివాజీ మహరాజ్ గెరిల్లా యుద్ధ తంత్రంతో మెరుపుదాడులతో శత్రువుల గుండెల్లో నిద్రపోయారని, అదే స్ఫూర్తి తో నేడు మన ప్రభుత్వం అదే పద్ధతిలో సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా శత్రువులకు అదే శివాజీ మార్గంలో బుద్ధి చెబుతోందని తెలిపారు. ?శివాజీ మహరాజ్ అంటే భారత నౌకాదళ పితామహుడని, 2022, 23 లో మన భారత నౌకాదళ కొత్త పతాకంలో శివాజీ మహరాజ్ ముద్రను చేర్చి, బానిసత్వ చిహ్నాలను తొలగించిన ఘనత మన మోదీ ధీ , బీజేపీ ప్రభుత్వానిదే అని మనం గర్వంగా చెప్పుకోవాలని, ?శివాజీ మహరాజ్ కేవలం ఒక ప్రాంతానికో, ఒక కులానికో పరిమితం కాదని, ఆయన హైందవ స్వరాజ్యం అంటే అది భారత స్వప్నం. విదేశీ శక్తుల ముందు తలవంచని ఆ ధైర్యం మన రక్తంలో ఉండాలన్నారు. మనమంతా ఆయన చూపిన ధర్మ మార్గంలో నడుస్తూ మన దేశాన్ని విశ్వ గురువు గా మార్చడానికి మన ప్రధాని మోదీ గారిలా అంకితభావంతో పనిచేయాలని, భారత పౌరులుగా దేశ భక్తితో , దేశం కోసం జీవించి ఒక గొప్ప సమాజాన్ని నిర్మించడం అనే శివాజీ మహరాజ్ సిద్ధాంతాలను పాటిస్తూ ఆయన చూపిన మార్గంలో మనమందరం నడవాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్, వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన లి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేద కుటుంబాల కల సకారం చేసాం**





**మిర్యాలగూడ ఫిబ్రవరి 19:-( ప్రభాత సూర్య) :** వేములపల్లి మండలం సల్కునూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పగిళ్ల నాగమ్మ- దుర్గయ్య, మిర్యాలగూడ మండలం తకెళ్ళపాడు గ్రామానికి చెందిన లబ్ధిదారులు చెవగోని వెంకన్న నూతన ఇందిరమ్మ ఇళ్ళను గురువారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు వారి కుటుంబ సభ్యులు ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనా రెండున్నర సంవత్సరాలలో మిర్యాలగూడ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేద కుటుంబాల సొంత ఇంటి కలను నెరవేర్చామని అన్నారు. అతిత్వరలోనే మిర్యాలగూడ పట్టణంలో కూడా 2500 ఇళ్లకు శ్రీకారం చుట్టబోతున్నామని ఆయన అన్నారు. గత ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం పక్కకు పెట్టి కమిషన్ ల కోసం రాష్టాన్ని అప్పుల కుప్పగా చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలకు సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళలాంటి అనేక సంక్షేమాలను పేద ప్రజలకు అందించి వారి అందరి ఆశీస్సులున్నయన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్, మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి నిరాజనాలు పలికి అధిక స్థానాల్లో ఆశీర్వధించారని అన్నారు. కార్యక్రమంలో సల్కునూర్ సర్పంచ్ సతీష్, తకెళ్ళపాడు సర్పంచ్ చిటికల సుజాత, కాంగ్రెస్ నాయకులు డి. స్కై ల్యాబ్ నాయక్, జి. నరేందర్, వెంకన్న, కార్యకర్తలు పాల్గొన్నారు..

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎల్లవేళల కృషి చేస్తా

**పలు అభివృద్ధి పనులపై షాపూర్ నగర్, సంజయ్ గాంధీ నగర్ లో సందర్శించిన కోలన్ హనుమంత్ రెడ్డి**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 19 (ప్రభాత సూర్య) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలో గల అభివృద్ధి ప్రణాళిక కోసం షాపూర్ నగర్ డివిజన్, సంజయ్ గాంధీ నగర్‌ను గురువారం ఆయన సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళా కాంగ్రెస్ మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కార్యదర్శి గొల్ల శోభా రవి కుమార్ ఆయనను సత్కరించి, ఆయన అంకితభావం నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



# నల్లగొండ జిల్లాకు నూతనంగా స్నిఫర్, ట్రాకర్ శునకాలు చేరిక

**నల్గొండ ప్రభాకర్ సూర్య :** నల్లగొండ జిల్లా పోలీసు విభాగానికి భద్రతా పరంగా మరింత బలాన్నిచ్చే విధంగా రెండు ఎక్స్‌ప్లోసివ్ గుర్తించే స్నిఫర్ బిట్టు,చింటూ శు నకాలు మరియు ఒక ట్రాకర్ సోను శునకం నూతనంగా చేరినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ తెలిపారు. ఈ శునకాలు హైదరాబాద్ సమీపంలోని పోలీస్ డాగ్ ట్రైనింగ్ సెంటర్, ఐఐటీఏ మోహినాబాద్ లో ఎనిమిది నెలలపాటు ప్రత్యేక మరియు కఠిన శిక్షణను పూర్తి చేసుకున్నాయి. శిక్షణ సమయంలో ఎక్స్‌ప్లోసివ్ పదార్థాల గుర్తింపు, అనుమానాస్పద వస్తువుల తనిఖీ, నేరస్థుల అడుగుజాడల గుర్తింపు, గందరగోళ పరిస్థితుల్లో విధి నిర్వహణ వంటి అంశాలలో శునకాలకు ప్రావీణ్యం కల్పించబడింది. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం డాగ్ హాండ్లర్లు కానిస్టేబుళ్లు ఫకృద్దీన్,సతీష్,దుర్గాప్రసాద్ లు జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి శిక్షణ విధానం, శునకాల సామర్థ్యాలు, ఫీల్డ్‌లో అవి పనిచేసే తీరు తదితర వివరాలను సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో జరిగే దొంగతనాల, మర్డర్ కేసుల విచారణలో ట్రాకర్ శునకం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సంఘటన స్థలంలో నేరస్థుల అడుగుజాడలను పసిగట్టి, పోలీసులకు దర్యాప్తులో దిశానిర్దేశం చేయడంలో ట్రాకర్ శునకం సమర్థవం



తంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు జిల్లాల్లో ఇలాంటి శునకాలు అనేక క్లిష్టమైన కేసుల చేదనలో కీలక ఆధారాలను అందించాయని ఆయన అన్నారు.అలాగే, స్నిఫర్ శునకాలు ముఖ్యంగా వి.ఐ.పి.ల పర్యటనలు, భారీ ప్రజాసభలు, ఉత్సవాలు, జాతరలు, ప్రభుత్వ కార్యక్రమాలు మరియు ఎన్నికల సమయంలో ముందస్తుగా తనిఖీలు నిర్వహించడంలో అత్యంత కీలకంగా వ్యవహరిస్తాయని తెలిపారు. అనుమానాస్పద బ్యాగులు, వాహనాలు, భవనాలు మరియు ప్రాంగణాలలో ఎక్స్‌ప్లోసివ్ పదార్థాల గుర్తింపులో ఇవి ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉన్నాయని వివరించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఈ శునకాల సేవలను సమర్థవంతంగా వినియోగించనున్నట్లు ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాలు మరియు ఆస్తుల రక్షణే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ నిఘా వ్యవస్థలతో పాటు శునక దళం వంటి ప్రత్యేక విభాగాలను సమన్వయంతో ఉపయోగించుకుంటూ శాంతి భద్రతలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. నూతనంగా చేరిన ఈ శునకాలతో నల్లగొండ జిల్లా పోలీసు విభాగం మరింత అప్రమత్తంగా, సమర్థవంతంగా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి అనుమానాస్పద విషయాలను వెంటనే సమీప పోలీసు అధికారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సీఐ రాము,అడ్మిన్ ఆర్.ఐ సంతోష్, ఆర్ఎస్ఐలు సాయిరాం,సంతోష్, శ్రావణి, అశోక్,హెడ్ కానిస్టేబుల్ కరుణాకర్ తదితరులు ఉన్నారు.

# క్వాంటిటేటివ్ మెథడ్స్ మాత్రమే భవిష్యత్తు తరాలకు ఉపాధి

## సెమినార్ లో విద్యావేత్తలు





**మిర్యాలగూడ , ఫిబ్రవరి 19:- (ప్రభాత సూర్య):** మిర్యాలగూడ కేఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీఎం ఉషా ఆధ్వర్యంలో అర్థశాస్త్ర విభాగం నిర్వహిస్తున్న 3 రోజుల జాతీయ వర్క్ షాప్ ఘనంగా ప్రారంభమైంది. వర్క్ షాప్ కు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ టిఎల్ఎన్ స్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, అదేవిధంగా సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ సోషల్ స్టడీస్ విసిటింగ్ ప్రొఫెసర్ ఎస్ ఇంద్రకాంత్ అధ్యక్షత వహించారు. అర్థశాస్త్రం డిపార్ట్మెంట్ హెచ్ఓడి డాక్టర్ గుమ్మడి నరేష్ సారథ్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ భీమార్జునారెడ్డి అధ్యక్షత వహించగా సిపిడిసి మెంబర్ బండా రాఘవరెడ్డి, కళాశాల మాజీ ప్రిన్సిపల్ ప్రభాకర్ రావు ప్రారంభ ఉపన్యాసం చేశారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ టిఎల్ఎన్ స్వామి మాట్లాడుతూ ఏ శాస్త్రమైనా ముఖ్యంగా అర్థశాస్త్రం క్వాంటిటేటివ్ టెక్నిక్స్ అనేది లేకుండా వట్టి తీరి క్లాసులతో ఎక్కువ కాలం మనుగడలో కొనసాగలేదు ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో ప్రభుత్వ డేటా నిర్వహణ సందర్భాలలో ప్రతి అధ్యాపకుడు తప్పనిసరిగా క్వాంటిటీటివ్ మెథడ్స్ పైన స్పష్టమైన నాలెడ్జిని కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఇంద్రకాంత్ మాట్లాడుతూ అధ్యాపకులు ఆర్ట్స్ విభాగానికి సంబంధించిన విద్యార్థులు క్వాంటిటీ టు మెథడ్స్ అయినా మ్యాథమెటిక్స్ అయినా స్టాటిస్టిక్స్ అయినా చాలా భయాందోళనలో ఉంటారని ఆ సబ్జెక్టుల పైన భయాందోళనలు తొలగించడమే ఉపాధ్యాయుల కర్తవ్యమన్నారు. ఈ సందర్భంగా వర్క్ షాప్ నిర్వహణ డైరెక్టర్ డాక్టర్ గుమ్మడి నరేష్ మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ నిర్వహణ ముఖ్య ఉద్దేశం అధ్యాపకులను క్వాంటిటీటివ్ మెథడ్స్ పట్ల ట్రైనింగ్ నిర్వహించినట్లయితే ఎఫెక్టివ్ గా టీచింగ్ చేయడానికి విద్యార్థులకు సులభంగా క్వాంటిటీటివ్ మెథడ్స్కు సంబంధించిన పాఠాలు బోధించడానికి సులభతరం అవుతుందని అలాగే ప్రముఖ రీసెర్చ్ పరిశోధనా సంస్థలు నిర్వహించే ప్రతిష్టాత్మక వర్క్ షాప్ లను కేఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రామీణ వాతావరణంలో ఉండి అద్భుత పనితీరుతో అధ్యాపకులకు ఇటువంటి శిక్షణా తరగతులను నిర్వహిస్తుందన్నారు. వర్క్ షాప్ కు ఆర్థిక సహకారాన్ని అందిస్తున్న పీఎం ఉష రూసా స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ సౌందర్య జోసెఫ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తంకు కృతజ్ఞతలు తెలిపారు. ఏఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తలపెట్టే పరిశోధనా కార్యక్రమాలకు తన గురువుగారైన ప్రొఫెసర్ ఇంద్రకాంత్ సహాయ సహకారాలతో ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని భవిష్యత్తులో కూడా కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మరిన్ని పరిశోధనా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జున్ రెడ్డి మాట్లాడుతూ అర్థశాస్త్రంలో క్వాంటిటేటివ్ టెక్నిక్స్ ప్రాధాన్యత చాలా ఎక్కువగా ఉంటుంది అధ్యాపకులు శిక్షణ నిర్వహించుకున్నట్లయితే విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన కొనసాగించడానికి వీలు పడుతుందన్నారు. వర్క్ షాప్ ను నిర్వహిస్తున్న ప్రొఫెసర్ నరేష్ ను అభినందిస్తున్నానన్నారు. కళాశాల సిపిడిసి మెంబర్ బండా రాఘవరెడ్డి మాట్లాడుతూ కేఎన్ఎం ప్రభుత్వ కళాశాలకు కావలసిన ఇన్ఫ్రాస్ట్రక్చర్ సౌకర్యాలను అందించడానికి పట్టణ పుర ప్రముఖుడిగా తన బాధ్యత నిర్వహిస్తున్నానని కళాశాలలో అర్థశాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ గుమ్మడి నరేష్ రెండవ కార్యక్రమంగా నిర్వహించడం కళాశాల పరిశోధనా కార్యక్రమాల మెరుగుదలకు గీటురాయని డాక్టర్ నరేష్ ను అభినందించారు. కళాశాల పూర్వ ప్రిన్సిపల్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ కేఎన్ఎం ప్రభుత్వ కళాశాల చాలా ముందు చూపుతో రాష్ట్రంలోని ఇతర కళాశాలలకు దీటుగా పరిశోధన కార్యక్రమాలను భుజంపై వేసుకొని ముందుకు వెళుతుందని ఇందుకు తన డిపార్ట్మెంట్ కు సంబంధించిన నరేష్ ను అర్థశాస్త్ర విభాగాన్ని కేఎన్ఎం కళాశాల పరిశోధక విధానాన్నిఅభివృద్ధి చేస్తున్నందుకుగాను అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్రంలో నుండి వివిధ ప్రాంతాల నుండి అర్థశాస్త్ర మేధావులు, అధ్యాపకులు ఇతర రాష్ట్రాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## హరే కృష్ణా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




### ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19 (ప్రభాత సూర్య) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ గవర్నమెంట్ స్కూల్ లో హరే కృష్ణా హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యులు ఉచితంగా నిర్వహించిన డెంటల్ పరీక్షలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ గవర్నమెంట్ స్కూల్లో పిల్లలకు ఉచిత డెంటల్ చికిత్స చేయడం చాలా సంతోషకరం అని, అలాగే విద్యార్థులకు పంటి రక్షణకు అవగాహన చేసిన డాక్టర్ హరి కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు కిషన్ నాయక్, హరే కృష్ణ హాస్పిటల్ డాక్టర్ హరి, డాక్టర్ గణేష్, అనూష, మౌనిక, పూజిత, మనోజ్, డాక్టర్ రాహుల్, నాయకులు భాను ప్రకాష్, సంతోష్, ప్రవీణ్, ఖయ్యూం, సంపత్ రెడ్డి, సునీల్ రెడ్డి, చంద్రకళ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన విగ్రహ దాత మాజి డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి....





**ఆలేరు, ఫిబ్రవరి 19 ప్రభాత సూర్య.:** వీరత్వానికి చిరస్మరణీయుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని మాజీ డీసీసీబీ అధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గురువారం ఆలేరు మండలం మంతపురి గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహ దాత గొంగిడి మహేందర్ రెడ్డి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్యమత్యంతో శివాజీ మహారాజ్ ఆశయాలను మంతపురి గ్రామ యువత సాధించాలని కోరారు. యువత పూర్తి సహకారంతో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం, స్వరాజ్య సాధన కోసం చేసిన త్యాగాలు యువతకు స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు. అనంతరం స్థల దాత కుళ్ళ సత్తయ్యను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో మంతపురి ఉపసర్పంచ్ దంతూరి స్వామి, మాజీ సర్పంచ్ కందుల శంకర్, రామకృష్ణ కళాశాల ప్రిన్సిపాల్ బండి రాజుల శంకర్, ఆలేరు 8 వ వార్డు కౌన్సిలర్ బోట్ల సంపత్, కందుల శంకర్, పెరపు రాములు, పల్ల వెంకట్రమణ రెడ్డి , చెక్కిళ్ల రవి, గ్రామ ప్రజలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందూ ధర్మ రక్షకుడు శివాజీ మహా రాజ్ జయంతి.



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 19:** హత్నూర మండలం కాసాల గ్రామంలో ఛత్రపతి శివాజీ మహా రాజ్ జయంతి వేడుకలు శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఛత్రపతి శివాజీ మహా రాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహా రాజ్ హిందూ ధర్మం కోసం పోరాడిన మహనీయుడన్నారు. మొగలుల కాలంలో ఈ దేశంలో హిందూ దేవాలయాలు ధ్వంసం చేయడం,హిందువులపై దాడి చేయడం ఎన్నో అరాచకాలు చేశారన్నారు. శివాజీ మహా రాజ్ అంటే మొగలుల కు వెన్నులో వణుకు పుట్టించిన మహా వీరుడన్నారు. శివాజీ మహా రాజ్ తన యుద్ధ నైపుణ్యంతో గెరిల్లా దళాలు ఏర్పాటు చేసి హిందువులను సంఘటితం చేస్తూ సనాతన ధర్మానికి రక్షణగా నిలబడ్డ మహావీరుడు శివాజీ మహా రాజ్ అని కొనియాడారు. తన తల్లి ఛత్రపతి శివాజీ నీ చిన్నతనం నుండే తల్లి పాలతో పాటు ఉగ్గు పాలు పోసి దేశానికి ధర్మానికి,రాజ్యానికి రక్షణగా ఒక యోదుడిలాగ తయారు చేసింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అరుణ్ గౌడ్,సుభాష్,శ్రీకాంత్,కృష్ణ గౌడ్,శ్రీను,మహేష్,వేణుగోపాల్,శ్రీరామ్,మల్లేశం, లింగం, ఆంజనేయులు, మహేష్,రామా గౌడ్,అనిల్,సురేష్,మహేష్,దిలీప్, గణేష్ కుమార్, వీరేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కట్టపై ఉన్న గుంతలను పూడిపించిన నవ పేట సర్పంచ్ : ఎరుకలి బుచ్చయ్య

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 19:** హత్నూర నుండి నవాబ్ పేట గ్రామానికి వెళ్ళే చెరువు కట్ట రోడ్డును గురువారం నవాబ్ పేట సర్పంచి ఎరుకలి బుచ్చయ్య మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచి బుచ్చయ్య మాట్లాడుతూ చెరువు కట్ట రోడ్డుపై నుండి రాత్రి పగలు అనే తేడా లేకుండా పాదాచారులు, ద్విచక్ర వాహన దారులు, ట్రాక్టర్లు, కార్లు నడుస్తుంటాయనియని,రోడ్డు గుంతలమయం కావడంతో ప్రయాణికుల రాక పోకల కు ఇబ్బంది కారంగా మారిందన్నారు. ఈ రోజు మరమ్మతులు చేయించడం వల్ల ఒక సమస్య తీరినట్లైందిందని సర్పంచి తెలిపారు. చెరువు కట్ట రోడ్డు మరమ్మతులు చేయించడం పట్ల గ్రామానికి చెందిన పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బుచ్చయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయి కిరణ్,స్తానిక నాయకులు రంగంపేట హరిబాబు,కే, ఎల్లయ్య, హాజీ పాషా, ఫహీం, మోహన్, అశోక్, ప్యారా మియా, చిత్తారి తదితరులు పాల్గొన్నారు.



## నామ్ ఎక్స్ప్రెస్ టోల్ ప్లాజా నిర్లక్ష్యం కూలీల ప్రాణాలతో చెలగాటం

### యాజమాన్యంపై మండిపడుతున్న బాధితులు







**మిర్యాలగూడ ఫిబ్రవరి 19:**-నార్కట్పల్లి-అద్దంకి హైవేపై మాడుగులపల్లి మండల కేంద్రంలో నేడు జరిగిన ఘోర ప్రమాదం టోల్ ప్లాజా యాజమాన్యం అట్టడుగు భద్రతా ప్రమాణాలకు అద్దం పడుతోంది హమ్ ఎక్స్ప్రెస్ టోల్ ప్లాజా పరిధిలో పనిచేస్తున్న కూలీలపైకి లారీ దూసుకెళ్లడంతో గాయాల పాలైన కూలీలు, ప్రాణ నష్టం జరగకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. టోల్ ప్లాజా యాజమాన్యం

**డబ్బు వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రాణాలపై లేదా?**

- హైవేపై పనులు జరుగుతున్నప్పుడు కనీస భద్రతా నియమాలు పాటించడంలో టోల్ ప్లాజా యాజమాన్యం పూర్తిగా విఫలమైందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వాహనదారులను అప్రమత్తం చేసేందుకు కనీసం హెచ్చరిక బోర్డులు గానీ, బారికేడ్లు గానీ ఏర్పాటు చేయకపోవడం వల్లే ఈ ఘోరం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు వాపోతున్నారు
- ప్రమాదం నేపథ్యంలో టోల్ ప్లాజా వద్ద పనిచేసే కార్మికులు స్థానికులు యాజమాన్యం ముందు డిమాండ్లు ఉంచారు.
- భద్రతా కార్డులు (సేఫ్టీ కార్డ్స్ ) విధి నిర్వహణలో ఉన్న ప్రతి కూలీకి అధికారికంగా భద్రతా గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. పక్కా ఇన్సూరెన్స్ హైవేపై ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న కూలీలందరికీ హమ్ ఎక్స్ప్రెస్ యాజమాన్యమే ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి, బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలోని బాధితుల వైద్య ఖర్చులన్నీ యాజమాన్యమే భరించాలని, భారీ నష్టపరిహారం చెల్లించాలని ?యాజమాన్యం బాధ్యత వహించాలన్నారు.
- టోల్ గేట్ల వద్ద ముక్కుపిండి వసూళ్లు చేసే టోల్ ప్లాజా నిర్వాహకుల వద్ద పనిచేసే కూలీల ప్రాణాలకు మాత్రం భద్రత కల్పించడం లేదని కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి సరైన రక్షణ కవచాలు, రిఫ్లెక్టివ్ జాకెట్లు, ఇన్సూరెన్స్ గ్యారెంటీ లేకపోతే పనులు నిలిపివేస్తామని హెచ్చరిస్తున్నారు.




- ప్రస్తుతం మిర్యాలగూడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కూలీల పరిస్థితి విషమంగా ఉండటంతో, పోలీసులు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన టోల్ ప్లాజా యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## జేఎన్‌టీయూహెచ్--జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడిగా బొజ్జా ప్రణయ్ భాస్కర్ --ఉద్యమానికి ఉక్కు నాయకత్వం



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 19 (ప్రభాత సూర్య) :** జేఎన్‌టీయూహెచ్--జేఏసీ అంటే కాగితాల కమిటీ కాదని ఇది విద్యార్థుల హక్కుల కోసం, ఉద్యోగుల గౌరవం కోసం, సామాజిక న్యాయం కోసం రగిలే ఉద్యమం అని జేఎన్‌టీయూహెచ్--జేఏసీ చైర్మన్ డాక్టర్ మంద రంజిత్ కుమార్ అన్నారు. ఈ ఉద్యమాన్ని నీరసింపజేయాలని, గాలిలో కలిపేయాలని కలలు కంటున్న శక్తులకు గట్టి సమాధానంగా జేఎన్‌టీయూహెచ్--జేఏసీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షులు ఉన్నత విద్య నిమిత్తం యునైటెడ్ కింగ్‌డమ్ వెళ్లిన నేపథ్యంలో, పోరాటాలకు నాయకత్వ లోటు లేకుండా నూతన రాష్ట్ర అధ్యక్షుడిని ప్రకటిస్తున్నాము. ఉద్యమాల గడ్డపై పెరిగిన, గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చి వ్యవస్థను ప్రశ్నించడం నేర్చుకున్న నాయకుడు, ప్రస్తుతం జేఎన్‌టీయూహెచ్--జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పోరాటాలకు ముందుండి నడిపిస్తున్న బొజ్జా ప్రణయ్ భాస్కర్ ని జేఎన్‌టీయూహెచ్--జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమిస్తున్నాము. ఈ నియామకం తదుపరి ఆదేశాలు వచ్చే వరకు అమల్లో ఉంటుంది. ఇది కేవలం పదవి కాదు, ఇది పోరాటానికి పిలుపు!, ఇది గ్రామీణ యువతకు ఇచ్చిన ధైర్య ప్రకటన!, ఇది అధికార నిర్లక్ష్యానికి ఇచ్చిన హెచ్చరిక!. ఇక నుంచి జేఎన్‌టీయూహెచ్--జేఏసీ పతాకం కింద జరిగే ప్రతి ఉద్యమం మరింత ఉధృతంగా ఉంటుంది. విద్యార్థుల సమస్యలు పక్కనపెడితే ఊరుకునేది లేదు. ఉద్యోగుల హక్కులు కాలరాసితే చూస్తూ కూర్చునేది లేదు. న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి కార్యకర్త, ప్రతి విద్యార్థి, ప్రతి ఉద్యోగి -- ఇది మీ ఉద్యమం... ఇది మీ నాయకత్వం!. బొజ్జా ప్రణయ్ భాస్కర్ నాయకత్వంలో పోరాటాలకు సిద్ధం కావాలని స్పష్టమైన పిలుపును జేఎన్టీయూహెచ్ జేఏసీ చైర్మన్ డాక్టర్ మంద రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు.

## జేఎన్టీయూహెచ్--జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొడెం సాయి కృష్ణ నియామకం



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 19 (ప్రభాత సూర్య) :** జేఎన్టీయూహెచ్--జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి కొడెం సాయి కృష్ణ ని నియమించినట్లు జేఎన్టీయూహెచ్--జేఏసీ చైర్మన్ డా. మంద రంజిత్ కుమార్ గురువారం అధికారిక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమర్థంగా స్పందిస్తూ, సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కొడెం సాయి కృష్ణ నాయకత్వం వహిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నియామక ఉత్తర్వులు తదుపరి ఆదేశాలు వచ్చే వరకు అమల్లో ఉంటాయని, అలాగే ఈ రోజు నుంచే అమలులోకి వస్తాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కొడెం సాయి కృష్ణ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని బాధ్యతాయుతమైన పదవులు అలంకరించి సంఘానికి విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ర్యాలీ



**గట్టుపల్ ప్రభాత సూర్య .ఫిబ్రవరి:19:** ఛత్రపతి శివాజీ ఆశయాల సాధనే లక్ష్యం గా ప్రతి ఒక్కరు నడవాలని సర్పంచ్ నామని జగన్నాధం అన్నారు గట్టుప్పల మండల కేంద్రం లో ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలను శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.దోర్నాల భరద్వాజ్ నేత ఆధ్వర్యంలో డిజె పాటలతో ర్యాలీ చేపట్టారు. వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహరాజ్ నిజమైన హిందూ నాయకుడని హిందూ ధర్మ రక్షణ కోసం స్వరాజ్య స్థాపన కోసం జీవితాన్ని అంకితం చేశారన్నారు. దేశ ప్రజాలు శివాజీ సేవలను స్మరించుకుంటు వారి ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నామని జగన్నాధం,పున్న కిషోర్,దోర్నాల భరద్వాజ్ నేత, కర్నాటి.వెంకటేశం ,చిలువేరు దుర్గయ్య, పెదగని నరేందర్, లాడే యదయ్య, నారని జగన్ , పున్న కిషోర్,భవాండ్ల శ్రీనివాస్,కొంగరి నరహరి, పున్న శివ,బిమాగాని మల్లేషం, చిలుకురి అంజాయ్య,చిలువేరు శ్రీకాంత్,ఎంగిలి ప్రవీణ్, గంజి గణేష్,గుర్రం ప్రవీణ్, పెదగని మనోజ్,కమ్మం రాజశేఖర్,రాకేష్,బిమాగాని ఆంజనేయులు,కర్నాటి ప్రవీణ్, మొద్దు నవీన్ ,కమ్మం రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 19(ప్రభాత సూర్య ) :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో చత్రపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొఘల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి మన హిందూ తత్వాన్ని చాటి చెప్పినటువంటి మహావీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి అనంతరం అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చత్రపతి యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకారం అందిస్తా

- ఎన్నికల హామీని నిలబెట్టుకున్న ఇఎల్ వి భాస్కర్
- 18 వ వార్డులో నీటి బోరు ఏర్పాటు
- ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్
- 18 వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్





**చౌటుప్పల్.ఫిబ్రవరి 19. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ తెలిపారు. మున్సిపాలిటీ కేంద్రంలోని 18వ వార్డు అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ తెలిపారు. గురువారం ఆయన 18వ వార్డులో ప్రజల తాగునీటి కష్టాలను తీర్చేందుకు సొంత ఖర్చుతో కొత్త బోరు బావిని వేయించారు. గత మున్సిపల్ ఎన్నికల సమయంలో 18వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్ గెలుపు కోసం సహకరించిన భాస్కర్, ఆ సమయంలోనే ఒక హామీ ఇచ్చారు. “నువ్వు గెలిచి వస్తే వార్డు అభివృద్ధికి నా వంతు తోడ్పాటు అందిస్తానని,ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో అండగా ఉంటానని “ భరోసా ఇచ్చారు. అందులో భాగంగానే వార్డులో నెలకొన్న తీవ్రమైన నీటి ఎద్దడిని కౌన్సిలర్ సురేష్ ఆయన దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి బోరు వేయించారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు త్వరలోనే వార్డులో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేస్తామని భాస్కర్ తెలిపారు. వార్డులో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. మున్సిపాలిటీలోని ఏ వార్డులో సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు.పట్టణ కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి 100 పడకల విస్తరణను ప్రభుత్వం, మున్సిపల్ పాలకవర్గం ప్రత్యేక శ్రద్ధ వహించి వచ్చే మూడు నెలల్లో పనులు పూర్తి చేయాలని కోరారు. మెరుగైన వైద్యం అందక సామాన్య ప్రజలు హైదరాబాద్ వంటి నగరాలకు పరుగులు తీయాల్సి వస్తోందని, వర్షాకాలం లోపే ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే స్థానికులకు పెద్ద ఊరట లభిస్తుందని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి అనే మూడు అంశాలు ప్రతి పేదవాడికి అందాలన్నదే ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ప్రధాన సంకల్పమని ఆయన తెలిపారు. కౌన్సిలర్ బుడ్డ సురేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఓట్లు వేసిన ప్రజల కోసం ఇ ఎల్ వి భాస్కర్ ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, సొంత నిధులతో వార్డు సమస్యలను పరిష్కరిస్తున్న భాస్కర్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వార్డులో ఏర్పాటు చేసిన కౌన్సిలర్ ఆఫీసును ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కాసోజు కనకాచారి, వంగాల రమకాంత్ గౌడ్, కంచర్ల వెంకట్ రెడ్డి, కాసోజు గోపి చారి,కట్కూరి భాస్కర్, బొజ్జగిరి, శ్రీరాములు, పస్తం వెంకటేష్ , కృష్ణ, చింతల యాదిరెడ్డి, చప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ఉడుత నరసింహ, కాసోజు నరసింహా, శ్రవణ్ కుమార్, నాగరాజు ,వార్డు ప్రజలు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ప్రయోగాల రూపకల్పనపై కార్యశాల





**పటాన్చెరు ఫిబ్రవరి 19 ప్రభాత సూర్య :** మండలం లోని ‘జేఎంపీ సాఫ్ట్ వేర్ ను ఉపయోగించి ప్రయోగాల రూపకల్పన (డీవోఈ), గణాంక ఆప్టిమైజేషన్’ అనే అంశంపై గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో గురువారం ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. ‘డిజైన్ ద్వారా నాణ్యత (క్యూబీడీ): ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ప్రయోగాల రూపకల్పనను సమగ్రపరచడం’ అనే అంశంపై రెండు రోజుల పాటు (ఫిబ్రవరి 20-21) నిర్వహించిన సదస్సుకు సన్నాహకంగా దీనిని ఏర్పాటు చేశారు. జేఎంపీ సాంకేతికతను ఉపయోగించి ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డీవోఈ, గణాంక ఆప్టిమైజేషన్ టెక్నిక్ లను వర్తింపజేయడంపై ఆచరణాత్మక విధానాలపై కార్యశాల దృష్టి సారించింది. ప్రత్యక్ష ప్రదర్శనలు, కేస్ స్టడీల ద్వారా ప్రయోగాత్మక రూపకల్పన, డేటా విశ్లేషణ, సాక్ష్యం ఆధారిత నిర్ణయం తీసుకోవడంలో పాల్గొన్నవారు లోతైన అవగాహనను ఏర్పరచుకున్నారు. జేఎంపీ అకడమిక్-ఇండియా అధిపతి మురళీధరన్ ఆనందమూర్తి ఈ కార్యశాలలో ప్రధాన వక్తగా పాల్గొన్నారు. బలమైన ఔషధ పరిశోధన కోసం సమర్థవంతమైన, క్రమబద్ధమైన ప్రయోగాలను నొక్కి చెప్పే స్క్రీనింగ్, ఆప్టిమైజేషన్ డిజైన్లు, ఫార్ములేషన్, మిక్స్ చర్ డిజైన్లు, కస్టమ్ డిజైన్ స్ట్రాటజీలు, క్యూబీడీ సూత్రాలు వంటి కీలక భావనలను ఆయన పరిచయం చేశారు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ ప్రారంభోపన్యాసం చేయగా, డాక్టర్ పవన్ కుమార్ చింతమనేని తన స్వాగత ప్రసంగంలో వర్క్ షాపు లక్ష్యాలను వివరించారు. డాక్టర్ పూజా మిట్టల్ వందన సమర్పణ చేయగా, ఇందులో పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేయడంతో ఈ కార్యశాల విజయవంతంగా ముగిసింది.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 19 (ప్రభాత సూర్య) :** చత్రపతి శివాజీ మహారాజు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 396వజయంతి సందర్భంగా 248 వెంకటేశ్వర నగర్ డివిజన్ దీన బంధీ కాలనీ చౌరస్తా వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి హిందూ బీసీ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పర్వత సతీష్ కుమార్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం స్వయం పరిపాలన కోసం పెద్దపెద్ద సైన్యాలను, స్వయంపాలన కోసం పోరాడిన పోరాటయోధుడు మహా బలుశాలి చత్రపతి అని బిరుదులు తెచ్చుకున్న చత్రపతి శివాజీ మహారాజు అని అన్నారు .ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిఐజి అశోక్ కుమార్, పంతులు మల్లయ్య, పేరుమల రాజకుమార్, సుభాష్, సాయి, కుంచరాజు, చంటి తదితరులు పాల్గొన్నారు.



## ఆలేరులో శివాజీ విగ్రహానికి భూమి పూజ చేసిన బిజెపి కౌన్సిలర్ బోట్ల సంపత్... పాశికంటి సంపత్..

**ఆలేరు ఫిబ్రవరి 19 ప్రభాత సూర్య ...:** చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు రైల్వే గేట్ సమీపంలో శివాజీ విగ్ర ప్రతిష్టకు గురువారం రోజున భూమి పూజ నిర్వహించిన బిజెపి 8 వ కౌన్సిలర్ బొట్ల సంపత్, ఐదవ వార్డ్ కౌన్సిలర్ పాసికంటి సంపత్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాల కు అతీతంగా వచ్చే సంవత్సరం శివాజీ జయంతి నాటికి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ చౌరస్తాకు శివాజీ చౌరస్తాని పేరు నామకరణం చేయాలని కోరారు. యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిలుగూరి శాంతి రెడ్డి, వడ్డేమాన్ నరేందర్, ఆయిల్ సందీప్, కందుల శంకర్, బింగి భాను, బీజేవైఎం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ రంగ బలోపేతానికి డీలర్లకు డిప్లమో శిక్షణ ప్రారంభం






**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 19:** వ్యవసాయ రంగంలో డీలర్ల సామర్థ్యవృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న డిప్లమో ఇన్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ సర్వీస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్ కార్యక్రమం గురువారం పిడి, ఆత్మ కార్యాలయంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం అనేక పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. వ్యవసాయ శాఖలో ఏఈవోలు, ఏవోలు వంటి సిబ్బంది ఉన్నప్పటికీ ప్రతి రైతు వరకు సమగ్ర అవగాహన చేరడానికి పారా ఎక్స్టెన్షన్ పర్సనల్ పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఇన్‌పుట్ డీలర్లు వ్యవసాయ రంగంలో కీలక సలహాదారులుగా వ్యవహరించగలరని, ఈ డిప్లమో కార్యక్రమం ద్వారా వారి పరిజ్ఞానం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమానికి స్వచ్ఛందంగా నమోదు చేసుకుని ముందుకు వచ్చిన డీలర్లను అభినందిస్తూ, 48 సెక్షన్లలో ట్రైనర్లు ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. అన్ని సెషన్లను క్రమంగా హాజరై, వినడంతో పాటు పరస్పర చర్చల ద్వారా మరింత జ్ఞానం సంపాదించుకోవాలని సూచించారు. రైతులకు నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించడం, నానో వ్యవసాయ సాంకేతికతలను విస్తరించడం, కొత్త వంగడాలు, కొత్త పంట రకాలు, ఆయిల్ పామ్ వంటి ఉద్యాన పంటలపై సరైన అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. రైతులు తమ సందేహాల నివృత్తి కోసం ముందుగా డీలర్లను సంప్రదిస్తారని, అందువల్ల ముందస్తు పరిజ్ఞానం కలిగి ఉండటం ద్వారా రైతులకు సముచిత సలహాలు, సూచనలు ఇవ్వగలరని అన్నారు. తద్వారా లాభదాయక పంటల సాగు వైపు రైతులను దారితీసే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, డీలర్లు, ట్రైనర్లు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా రూపొందించాలి: జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 19:** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా నియంత్రించి సంగారెడ్డి జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, ఆర్ ఢ బి , రవాణా, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖ, పోలీస్, ట్రాఫిక్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు పరిస్థితిని శాఖల వారీగా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు సంభవిస్తున్న ప్రాంతాలు, ముఖ్యంగా జాతీయ రహదారులపై చోటుచేసుకున్న ప్రమాదాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదాల గణాంకాలు, కారణాల పై సమగ్ర విశ్లేషణ చేయాలన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను "బ్లాక్ స్పాట్స్"గా గుర్తించి, అక్కడ తక్షణమే హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు, స్పీడ్ బ్రేకర్లు, సిగ్నల్స్ ఏర్పాటు చేయడం, రోడ్ల మరమ్మతులు వంటి చర్యలను చేపట్టాలని సూచించారు. అలాగే రహదారుల వెంట పెరిగిన చెట్ల కొమ్మలు, అడ్డంకులు తొలగించడం, సరైన లైటింగ్ ఏర్పాటు చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. ఎక్కడైనా ప్రమాదం సంభవించినప్పుడు, దానికి గల అసలు కారణాలను పూర్తిస్థాయిలో పరిశీలించి, భవిష్యత్తులో అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నివారణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో గాయపడిన వారికి తక్షణ వైద్య సహాయం అందేలా పోలీస్, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయం కలిగి ఉండాలని తెలిపారు. రోడ్డు భద్రత అంశాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి శాఖ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తితో ధర్మరక్షణ సంకల్పం



**మణికొండ, ప్రభాత సూర్య :** దేశం కోసం, ధర్మం కోసం అహర్నిశలు పోరాడిన చత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిని నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని గురువారం శివాజీ మహారాజ్ జన్మదిన సందర్భంగా ప్రముఖ సామాజికవేత్త కొవ్వూరి రాఘవేంద్ర పేర్కొన్నారు. గచ్చిబౌలి రాయదుర్గంలో నిర్వహించిన శివాజీ శోభాయాత్రలో పాల్గొన్న రాఘవేంద్ర మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ కేవలం ఒక రాజు మాత్రమే కాకుండా హైందవ ధర్మరక్షణకు అఖండ సంకల్పంతో నిలిచిన మహాయోధుడని తెలిపారు. ఆయన పరిపాలనలో ప్రజల రక్షణ, స్త్రీల గౌరవం, సాంస్కృతిక పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని వివరించారు. విదేశీ ఆక్రమణలకు ఎదురొడ్డి స్వరాజ్యాన్ని స్థాపించిన శివాజీ మహారాజ్ ధైర్యం, వ్యూహపటిమ నేటి యువతకు మార్గదర్శకమని రాఘవేంద్ర పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ చూపిన త్యాగస్ఫూర్తి మనకు ఆదర్శం. అఖండ హైందవ భావజాలంతో సమాజాన్ని ఐక్యంగా ఉంచి, సంస్కృతి పరిరక్షణకు కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ జీవిత గాథను స్మరించుకుంటూ యువతలో దేశభక్తి, ధర్మభక్తి పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. సమాజ శ్రేయస్సు, న్యాయం, పరిపాలనా పారదర్శకత, ఇవన్నీ శివాజీ మహారాజ్ చూపిన మార్గంలోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

## రాంలీలా మైదానంలో సేవాలాల్ జయంతి వేడుకలు

ఆదిలాబాద్: బంజారా జాతి ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని రాంలీలా మైదానంలో నిర్వహించిన 287వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సేవాలాల్ చిత్రపటానికి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ ఒక వర్గానికే పరిమితం కాదని, సమాజ సంస్కరణ, పర్యావరణ పరిరక్షణ, మూఢనమ్మకాల నిర్మూలన కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. యువత కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని, సేవాలాల్ బోధించిన అహింస, సత్యం, క్రమశిక్షణను జీవితంలో ఆచరించాలని సూచించారు. జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న బంజారా భవన్ పనులు త్వరలో పూర్తి చేసి ప్రారంభిస్తామని తెలిపారు.



## ఆలేరు మున్సిపల్ ను అభివృద్ధి చేసి చూపిస్తా.. చైర్మన్ బాలమణి భాస్కర్.

**ఆలేరు ఫిబ్రవరి 19 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపాలిటీలో 7వ వార్డులో అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా ఆ వార్డు ప్రజలను కలిసి మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తక్షణ పరిష్కారం కోసం అధికారులకు ఫోన్లో మాట్లాడి సాధ్యమైనంత వరకు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. మిగతా సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ప్రజల ఆశీస్సులు, విశ్వాసమే తమ బలమని పేర్కొంటూ, 7వ వార్డు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతామని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముదికొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్ , దూడల రాజు, సతీష్ టైలర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.







## కుట్రలతో కాకుండా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరపాలి.. బూడిద బిక్షమయ్య గౌడ్....

**ఆలేరు ఫిబ్రవరి 19 ప్రభాత సూర్య:** ఆలేరు పట్టణంలోని దొంతిరి సోమిరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆలేరు మున్సిపాలిటీలో గెలిచిన బీఆర్ఎస్ కౌన్సిలర్లకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ హాజరై విజయం సాధించిన కౌన్సిలర్లను శాలువాలతో సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శ లు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. "420 హామీలు నెరవేర్చలేని ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోంది" అని వ్యాఖ్యానించారు. మాజీ ముఖ్యమ ంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పది సంవత్సరాల పాలనలో సబ్బండ వర్గాల ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించారని ఆయన పేర్కొన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీహార్ తరహాలో దౌర్జన్య పాలన కొనసాగుతోందని విమర్శించిన భిక్షమయ్య గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించకుండా కేసీఆర్ మరియు ఆయన కుటుంబాన్ని విమర్శిం చడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆరోపించారు. విద్యార్థులు, మహిళలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ ఒకటో వార్డు కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్, రెండో వార్డ్ కౌన్సిలర్ మోతే కనకమ్మ వెంకటేష్, మూడో వార్డు కౌన్సిలర్ యాట శివ, నాలుగో వార్డ్ కౌన్సిలర్ బీజని కళ్యాణి మధు, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ జెడ్పిటిసి బొట్ల పరమేశ్వర్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మొగులుగాని మల్లేశం, మాజీ గ్రంధాల డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, మాజీ కౌన్సిలర్ బేతి రాములు, ముహూర్తాల రమణారెడ్డి, కొలుపుల హరినాథ్ , కుండే సంపత్, జింకల రామకృష్ణ, కటకం మల్లేశం, పూల శ్రవణ్, ఎండి గోరెమియా ,సీస సత్తయ్య, గట్టు రాజు, క్యాసగల్ల అనసూయ , సీస మహేశ్వరి, యాట జయ, కె. వసంత, అనిత భానుమతి,ఎండి జమాల్, బన్నీ, ఎండి పాయెజ్, తదితరులు పాల్గొన్నారు.


## రైతులకు సరిపడా యూరియాని వెంటనే అందుబాటులో ఉంచాలి



**తుర్కపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతసూర్య:** రైతులకు సరిపడా యూరియాని వెంటనే అందుబాటులో ఉంచాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాప్ ద్వారా రైతులకు చాలా ఇబ్బందులు పడుతున్నారని ,వెంటనే యాప్ ను తీసివేసి పాత పద్ధతిలోనే యూరియాను ఇవ్వాలని అన్నారు. రైతుల ఖాతాలో రైతుబంధు వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, సెక్రటరీ జనరల్ షాగర్ల పరమేష్ యాదవ్ ,సర్పంచులు సీతరాజు పుట్ట సాయిలు, బద్దు నాయక్ , మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ మాజీ సర్పంచ్ హరినాయక్ ఇమ్మడి మల్లప్ప, గుంటి శ్రీశైలం, నాయకులు రాజేష్ నాయక్, భాస్కర్ ,మహేష్, ఐలేష్, బిక్షపతి ,యాదగిరి ,కనకయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎదుల్ల శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నల్గొండ ప్రభాకర్ సూర్య :** నల్గొండ జిల్లా కేంద్రంలో వెంకటేశ్వర కాలనీ హైదరాబాదు రోడ్డు రోడ్డులో గల నూతనంగా ఎన్నికైన నల్గొండ మున్సిపాలిటీ కార్పొరేషన్ 34వ డివిజన్ కార్పొరేటర్ ఎదుల్లా శ్రీధర్ రెడ్డి నివాసంలో దోనాల నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో మరియు అన్నపర్తి గ్రామస్తులు జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడారు జన్మదిన సందర్భంగా ప్రజల కోసం నిరంతరం అందుబాటులో ఉంటానని నిరంతరం కాలనీ సమస్యలపై పరిష్కార దిశగా పని చేస్తానని కాలనీ ఆశీస్సులతో 34 డివిజన్ ని ఉత్తమ డివిజన్ గా కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశీస్సులతో తీర్చిదిద్దుతానాన్ని నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి కేంద్రంలలో మౌలిక వసతులు కల్పించాలి: :జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 19:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు ,అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన ఛాంబర్‌లో పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, గ్రామీణాభివృద్ధి, విద్యుత్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించా రు.పాఠశాలలు ,అంగన్‌వాడీ కేంద్రాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి అధికారులు-- ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం పెంపొందించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగించి పాఠశాలల మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, ఇప్పటికే పూర్తయిన పనుల వివరాలు, కొనసాగుతున్న పనుల జాబితాలను సంబంధిత అధికారులు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. పాఠశాలల్లో మంజూరు చేసిన టాయిలెట్ల నిర్మాణం,మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని మరుగుదొడ్లు సక్రమంగా పనిచేసేలా చూడాలని, పనుల నాణ్యతపై ఎట్టి పరిస్థితు ల్లోనూ రాజీపడకూడదని స్పష్టం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్ కనెక్షన్లు, మౌలిక సదుపాయాలు, పాఠశాలల్లో టాయిలెట్ల నిర్మాణం పూర్తయిన వెంటనే కాంట్రాక్టర్లు వాటిని హెడ్‌మాస్టర్లకు అప్పగించాలని, వాటిని వెంటనే వాడుకలోకి తీసుకురావాలని డి ఈ ఓ కు సూచించారు. ఎస్‌హెచ్‌జి ఫెడరేషన్ భవన నిర్మాణ వివరాలను సంబంధిత అధికారులు తక్షణం అందించాలన్నారు. ఈజీఎస్ పల్లెల్లో అంగన్‌వాడీ భవనాలు, పాఠశాలలలో కంపౌండ్ వాల్ పనులను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈజీఎస్ లేబర్ చెల్లింపులు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాజాగా ఎన్నికైన గ్రామ సర్పంచులు,ఉపసర్పంచులు గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేలా మండల పరిషత్ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు సమీక్షలు నిర్వహించాలని సూచించారు. గ్రామ సభలను ఏర్పాటు చేసి సమన్వయంతో అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పీడీ డిఆర్డిఓ జ్యోతి, డిడబ్ల్యూఓ లలిత కుమారి, సీపీఓ బాలశౌరి, అదనపు డిఆర్డిఓ బాలరాజ్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు విద్యుత్ శాఖ, విద్యాశాఖ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పరీక్షల దృష్ట్యా చదువుపై పూర్తి ఏకాగ్రత పెట్టాలి : జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 19:** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. గురువారం కలెక్టర్ పుల్కల్ మండలం గొంగ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,సింగూర్ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.గొంగ్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో తరగతి గదులు, వాష్ రూములు, పాఠశాల ఆవరణ, తదితరాలను పరిశీలించారు. విద్యార్థులతో మమేకమై మధ్యాహ్న భోజనంపై ఆరా తీశారు. భోజనం నాణ్యత, మెనూ వివరాలను తెలుసుకున్నారు.పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన కలెక్టర్, రోజువారీ స్పెషల్



క్లాసులు నిర్వహిస్తున్నారా, స్నాక్స్ అందిస్తున్నారా అని ప్రశ్నించగా, విద్యార్థులు తరగతులు సక్రమంగా జరుగుతున్నాయని, స్నాక్స్ ఇస్తున్నారని తెలిపారు. పరీక్షలుసమీపిస్తున్నందున సమయాన్ని సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని హితవు పలికారు.పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించిన కలెక్టర్, శుభ్రత లోపంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతిరోజు మరుగుదొడ్లు శుభ్రం చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సింగూర్ గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులను పలకరించి పాఠ్యాంశాల పురోగతిపై ప్రశ్నించారు. సిలబస్ పూర్తిచేసి, పునరావృతం ద్వారా మెరుగైన ప్రతిభ కనబర్చాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రోత్సహించారు.అనంతరం బస్వాపూర్ గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల" పనుల పురోగతిని పరిశీలించారు. పనులను వేగవంతం చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహసీల్దార్, పంచాయతీ సెక్రటరీ, పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో ఏసిబి సోదాలు

## రికార్డులు, లావాదేవీలపై అధికారుల తనిఖీలు

మేడ్చల్,ఫిబ్రవరి19:మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లాలోని దుండిగల్‌లోని మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు గురువారం సోదాలు నిర్వహించారు. పరిపాలనా రికార్డులు, ఆర్థిక లావాదేవీలు, హాజరు రిజిస్టర్లు, పెండింగ్ దరఖాస్తుల వ్యవహారంపై విచారణ చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం మొత్తం పనితీరుపై ఆడిట్, టెక్నికల్ విభాగంతో సహా సంబంధిత విభాగాలు సహాయం తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో మున్సిపల్ కార్యాలయంలో అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్లపై లంచాల ఆరోపణలు వెల్లువెత్తాయి. టౌన్ ఎ÷-లానింగ్ సూపర్‌వైజర్ లంచం తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. వాట్సాప్ చాట్‌లో ఈ వ్యవహారం బయటపడింది. సూపర్‌వైజర్ భర్త కంపెనీకి అనధికారికంగా నిధులు మళ్లించినట్లు గుర్తించారు. సోదాలు జరిగే సమయంలో ఒక అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, ఐదుగురు అవుట్‌సోర్సింగ్ సిబ్బంది గైర్హాజరైనట్లు తెలిపారు. ÷ూఈం÷ూ ద్వారా పారిశుధ్య కార్మికుల హాజరు రికార్డులను తారుమారు చేసినట్లు గుర్తించారు. 49 భవనాల నిర్మాణాలకు కావాల్సిన అనుమతి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిలో 21 రోజుల పరిమితికి మించి 12 ఉన్నాయని ఏసీబీ అధికారులు తెలిపారు. అలాగే, 32 అనధికార నిర్మాణ కేసుల్లో 28 కేసుల్లో రెండవ నోటీసులు జారీ చేయకపోవడం, ఉ?5 అనధికార భవనాలకు ఉ?3 అనుమతిని అక్రమంగా మంజూరు చేసినట్లు గుర్తించారు. అధికారులపై వచ్చిన ఆరోపణలతో వారి ఖాతాల బ్యాంక్ స్టేట్‌మెంట్లను ఏసీబీ అధికారులు పరిశీలించనున్నారు. ఈ సోదాల్లో కార్యాలయ రికార్డులు, రిజిస్టర్లు, ÷ల్ నోట్స్, డిజిటల్ డేటా స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వ్యక్తులపై అవసరమైన చర్యలకు సిఫార్సు చేస్తూ తెలంగాణ ప్రభుత్వానికి ఏసీబీ అధికారులు నివేదిక ఇవ్వనున్నారు.

# తెలంగాణ ఇంటర్ హాల్ టిక్కెట్లు విడుదల

## మార్చిలో జరుగనున్న పరీక్షలకు ఏర్పాట్లు

హైదరాబాద్,ఫిబ్రవరి19: తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హాల్ టికెట్ల ప్రక్రియ పూర్తయింది. మార్చిలో జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించి ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థుల హాల్ టికెట్లను బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ తాజాగా విడుదల చేసింది. ఈ ఏడాది దాదాపు 9.9 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానుండటంతో, బోర్డు అన్ని ఏర్పాట్లను ముమ్మరం చేసింది. షెడ్యూల్ ప్రకారం, ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. హాల్ టికెట్లు ఇప్పటికే ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చాయి. అయితే, విద్యార్థులు నేరుగా డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయంతో పాటు, వారి సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ల నుండి ధ్రువీకరించిన హాల్ టికెట్లను తీసుకోవాలని బోర్డు సూచించింది. విద్యార్థుల సౌకర్యార్థం వారి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకునే లింక్‌ను కూడా పంపుతున్నారు. ఈసారి సాంకేతికతను జోడిస్తూ బోర్డు కీలక మార్పులు చేసింది. విద్యార్థులు తమ పరీక్షా కేంద్రాలను సులభంగా , ఖచ్చితంగా గుర్తించడానికి వీలుగా హాల్ టికెట్లపై కోడ్ ను ముద్రించారు. దీనిని స్కాన్ చేయడం ద్వారా సెంటర్ లొకేషన్ వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు. ఒకవేళ హాల్ టికెట్‌లో పేరు, ఫోటో, సంతకం లేదా సబ్జెక్టులకు సంబంధించి ఏవైనా తప్పులు ఉంటే, వెంటనే కళాశాల ప్రిన్సిపాల్ ద్వారా బోర్డు దృష్టికి తీసుకెళ్లాలని అధికారులు హెచ్చరించారు. పరీక్షల సమయం దగ్గర పడుతుండటంతో విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. హాల్ టికెట్లు అందిన వెంటనే అన్ని వివరాలు సరిచూసుకోవడం, పరీక్షా కేంద్రాన్ని ఒక రోజు ముందే సందర్శించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని బోర్డు అధికారులు తెలిపారు. ఈ నెలాఖరు నుంచే ప్రారంభం కానున్న ఈ వార్షిక పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా వందలాది కేంద్రాలను సిద్ధం చేశారు.

# భానుక నర్మాదాను సన్మానించిన ఎంపి ఈటల

సికింద్రాబాద్: కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ గా మరోసారి పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న, భానుక నర్మదా మల్లికార్జున్ ను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో తక్షణమే ఎన్నికలు నిర్వహించి ప్రజల చేత ఎన్నుకోబడిన పాలక మండలి ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించాలంటే ప్రజాప్రతినిధులు ఉండాలన్నారు. కేవలం సికింద్రాబాద్ కంటోన్మెంట్ లోనే మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న అన్ని కంటోన్మెంట్లలో ఎన్నికలు పెండింగ్ ఉన్నాయని, దేశవ్యాప్తంగా కంటోన్మెంట్ ప్రాంతాల్లో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి పారదర్శక పరిపాలనను అమలు చేయాలని బీజేపీ పునరుద్ఘాటించిందాని, ఈటల రాజేందర్ స్పష్టంచేశారు.బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మదా మల్లికార్జున్ మాట్లాడుతూ మరోసారి తనకు నామినేటెడ్ పదవిని అప్పజెప్పిన ఎంపీ ఈటల రాజేందర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి అధిష్టానానికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ధ్యేయంగా ముందుకు వెళ్తానని ఆమె తెలిపారు.

# అసెంబ్లీలో చేనేత వస్త్ర ప్రదర్శన

## వస్త్రాలు కొనుగోలు చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ఆంధ్రప్రదేశ్ లోని అమరావతిలో శాసన సభ ఆవరణలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ప్రదర్శన, విక్రయ కేంద్రాన్ని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం ప్రారంభించారు. ఆప్కో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ స్టాళ్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి, చేనేత కార్మికులతో ముచ్చటించారు. వారి నైపుణ్యాన్ని అభినందిస్తూ, స్వయంగా పట్టుచీరలు, పట్టు పంచె, షర్ట్‌ను కొనుగోలు చేసి కార్మికుల్లో ఉత్సాహాన్ని నింపారు. దేశవ్యాప్తంగా ఉన్న చేనేత సంఘాలలో మన రాష్ట్రం నుంచే అత్యధికంగా 32 నుండి 33 సంఘాలు ఉండటం గర్వకారణమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల వస్త్రాలన్నీ ఒకే వేదికపై అందుబాటులో ఉన్నాయని, ప్రజలందరికీ మన చేనేత వైభవం తెలియజేసేందుకే ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు స్పీకర్ తెలిపారు. నేతన్నలను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని, మంత్రులు, ఎమ్మెల్యేలు మరియు ఎమ్మెల్సీలు అందరూ ఈ స్టాళ్లను సందర్శించి వస్త్రాలను కొనుగోలు చేయాలని ఆయన కోరారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు అందుబాటులో ఉండే ఈ స్టాళ్లలో నాణ్యమైన వస్త్రాలపై 40 శాతం వరకు రాయితీ ఇస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి, కార్మికులను ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, కామినేని శ్రీనివాస్, బుచ్చయ్య చౌదరి మరియు ఇతర మంత్రులు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డి క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ

హైదరాబాద్,ఫిబ్రవరి19 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. భూపాలపల్లి, మొగులపల్లి పోలీస్‌స్టేషన్లలో 2023లో రేవంత్‌రెడ్డిపై కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించి భూపాలపల్లి కోర్టులో హాజరునుంచి హైకోర్టు మినహాయింపు నిచ్చింది. బహిరంగ సభల్లో తనపై తీవ్ర ఆరోపణలు చేశారంటూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేసిన ఫిర్యాదు మేరకు రేవంత్‌పై 2 కేసులు నమోదయ్యాయి. ఈ రెండు కేసులను కొట్టివేయాలని రేవంత్‌రెడ్డి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. కోర్టులో హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలుకు గండ్ర తరఫు న్యాయవాది సమయం కోరడంతో తదుపరి విచారణను న్యాయస్థానం 3 వారాలకు వాయిదా వేసింది.

# టీవీ సౌండ్ తగ్గించమన్న భర్త ను హత్య చేసిన భార్య

గుంటూరు,ఫిబ్రవరి19 :గుంటూరు జిల్లాలో గురువారం రాత్రి దారుణం చోటుచేసుకుంది. టీవీ సౌండ్ తగ్గించమని అడిగిన భర్తను.. భార్య దారుణంగా హత్య చేసింది. గుంటూరు జిల్లాలోని మంగళగిరి టిడ్కో ఇళ్ల సముదాయంలో ఈ దారుణ ఘటన జరిగింది. టీవీ సౌండ్ తగ్గించమని భర్త మహమ్మద్.. భార్య క్రాంతిని కోరాడు. ఈ క్రమంలో ఇరువురి మధ్య గొడవ జరిగింది. ఘర్షణ తారస్థాయికి చేరడంతో మహమ్మద్‌ను క్రాంతి కత్తితో పొడిచి చంపేసింది. మహమ్మద్, క్రాంతి ఏడాది క్రితం ప్రేమ వివాహం చేసుకోవడం గమనార్హం. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

# బాలిక అదృశ్యంలో ఘోరం

## అత్యాచారానికి గురైన బాలిక

## గంజాయి సేవించి ముగ్గురు గ్యాంగ్ రేప్

హైదరాబాద్,ఫిబ్రవరి19 :హైదరాబాద్ శివార్లలోని నార్సింగి ప్రాంతంలో అదృశ్యమైన మైనర్ బాలిక కేసు సంచలన మలుపు తిరిగింది. మూడు రోజుల క్రితం పుప్పాలగూడా పాషా కాలనీలోని తన ఇంటి నుంచి బయటకు వెళ్లిన బాలిక తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. తమ కూతురు కనిపించడం లేదంటూ వారు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు ప్రారంభించారు. దర్యాప్తు కొనసాగుతున్న క్రమంలో బాలిక అదృశ్యం వెనుక దారుణ ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం.. సోహెల్ అనే యువకుడు బాలికను నమ్మించి తనతో పాటు బయటకు తీసుకెళ్లాడు. అనంతరం ఘట్‌కేసర్ సమీపంలోని రాంపూర్ ప్రాంతానికి తీసుకెళ్లి, తన స్నేహితులు అర్బాజ్, ఇమ్రాన్‌తో కలిసి బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాడు. నిందితులు గంజాయి సేవించిన అనంతరం బాలికపై ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. బాలికను మోసం చేసి తీసుకెళ్లి, పథకం ప్రకారం ఈ నేరానికి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటన వెలుగులోకి రావడంతో పోలీసులు వెంటనే చర్యలు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.